RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY  తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 192 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం, జనవరి 23, 2026 | పేజీలు : 8  వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 192 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday, January, 23 , 2026 | PAGES : 8  RS : 4 /- |




## గ్రీన్‌లాండ్‌పై నాటోతో
# డీల్

- గ్రీన్‌లాండ్, ఆర్కిటిక్ భద్రతపై నాటోతో కీలక ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్ సిద్ధం
- ఇది భద్రతకు సంబంధించిన ఒప్పందమేనన్న ట్రంప్
- ఒప్పందం నేపథ్యంలో ఫిబ్రవరి 1 నుంచి సుంకాలను నిలిపివేస్తున్నట్టు ప్రకటన
- ఈ డీల్ శాశ్వతమైందని, 99 ఏళ్ల లీజు కన్నా ఉత్తమమని వ్యాఖ్య
- నాటో దేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాయని ట్రంప్ ప్రశంస

దావోస్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. గ్రీన్‌లాండ్, మొత్తం ఆర్కిటిక్ ప్రాంత భద్రత విషయంలో నాటోతో ఒక కీలక ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్ కుదిరినట్టు ఆయన వెల్లడించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఈ విషయాన్ని ప్రకటించారు.

## మూసీ ప్రక్షాళన..
## క్రీడా వసతులు..
# తెలంగాణకు టాటా గ్రూప్ అండ



- దావోస్‌లో టాటా గ్రూప్‌తో పలు కీలక ప్రాజెక్టులకు తెలంగాణ ఒప్పందం
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కానున్న టాటా
- హైదరాబాద్ క్రీడా మైదానాల అభివృద్ధికి టాటా చేయూత
- పుణ్యక్షేత్రాల్లో హోటళ్ల నిర్మాణానికి టాటా ఆసక్తి

దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్యమంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందా లు కుదిరాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది.రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. ‘యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ’ ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అలాగే భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులు నిర్మించేందుకు కూడా టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ ఒప్పందాలు రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.



## అనంత్ అంబానీ చేతికి
# రూ. 12.5 కోట్ల వాచ్..

**వంతార’ స్ఫూర్తితో అద్భుత రూపకల్పన**

- అనంత్ అంబానీ కోసం జాకబ్ అండ్ కో ప్రత్యేక వాచ్
- ఆపరా వంతార గ్రీన్ కామో గా నామకరణం
- వాచ్ మధ్యలో అనంత్ చిన్న ప్రతిమ, సింహం, పులి బొమ్మలు
- దాదాపు 400 రత్నాలు, వజ్రాలు పొదిగి, పచ్చటి అడవిని తలపించేలా వాచ్
- వంతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రం స్ఫూర్తితో రూపకల్పన

ఢిల్లీ,: రిలయన్స్ ఇండస్ట్రీస్ వారసుడు అనంత్ అంబానీ మరోసారి తన విలాసవంతమైన చేతి గడియారంతో వార్తల్లో నిలిచారు. ఆయన కోసం ప్రముఖ లగ్జరీ బ్రాండ్ జాకబ్ అండ్ కో ప్రత్యేకంగా తయారు చేసిన ‘ఆపరా వంతార గ్రీన్ కామో’ వాచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దీని విలువ సుమారు 1.5 మిలియన్ డాలర్లు, అంటే భారత కరెన్సీలో రూ. 12.5 కోట్లు. ఇది కేవలం ఒక వాచ్ మాత్రమే కాదు, అనంత్ వన్యప్రాణి సంరక్షణ అభిరుచికి, ఆయన కలల ప్రాజెక్ట్ ‘వంతార’కు ప్రతిబింబంగా నిలుస్తోంది. ఇది కేవలం వాచ్ కాదు.. ఒక అద్భుత కళాఖండం. ఈ వాచ్ రూపకల్పన అద్భుతంగా ఉంది. వాచ్ డయల్ మధ్యలో చేతితో..



## భోజ్‌శాలపై సుప్రీం కీలక
# ఆదేశాలు

**ఇరు మతస్థుల పూజలు, ప్రార్థనలకు అనుమతి**


భోపాల్, : మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయం-కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ మతస్థులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది.

దావోస్: దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని సాధించింది.
ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ‘తెలంగాణ రైజింగ్’ బృందం దావోస్ లో యూ పీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూ పీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. నెదర్లాండ్స్ కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది.
రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబ డి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ . దశలోనే 3వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి.



## భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల
# ఏఐ డేటా సెంటర్

**రూ. 5వేల కోట్ల పెట్టుబడులు..**
**సుమారు 4వేల మందికి ఉపాధి**
**యూపీసీ వోల్ట్ తో తెలంగాణ ఒప్పందం**



## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల
# దుమారం

- అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం
- ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినేత కౌంటర్


మాస్కో : స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు.



## మేడారం గిరిజన జాతరకు
# భారీగా ఏర్పాట్లు

- జాతరకు ముందే తరలివస్తున్న భక్తులు
- బెల్లం కొరుగోల్లకు విపరీతమైన గిరాకీ

**ములుగు,తెలంగాణ దిశ :** మేడారం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జరగనుంది. కోట్లాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకు నేందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 4వేల ప్రత్యేక బస్సుల ను ఏర్పాటు చేసింది. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది.గద్దెల ప్రాంగణం లో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంప న్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు.



## ఉమ్మడి జిల్లాలో
# మున్సిపల్ జోరు

- మూడు పార్టీల్లోనూ పెరిగిన ఆశావహులు
- సమాచార సేకరణతో వడపోతలో పార్టీలు

**నిజామాబాద్,తెలంగాణ దిశ :**ఉమ్మడిజిల్లాలో మున్సి పల్ ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. నిజామాబాద్ కార్పోరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లో పట్టుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు కసరత్తు మొదలు పెట్టారు. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు. అధజకార కాంగ్రెస్ పార్టీలో పోటీ పెరగింది. మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ నియామకం కావడంతో ఇప్పుడు నేతలంతా ఆయనను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు.
ఈ మేరకు కొందరు నేతలు హైదరాబాద్‌కు కూడా క్యూ కట్టారని సమా చారం. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే విజయం సాధించవచ్చన్న అంచనాతో ముఖ్య నేతలు కసరత్తు చేస్తున్నారు. టికెట్ల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. నగర పాలక సంస్థ పరిధిలో 600లకు పైగా దరఖాస్తులు రాగా, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల నుంచి 400లకు పైగా అందాయి.

# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**- హెచ్ఎంటి కాలనీలో వాక్సాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం**
**- బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి**



**కుత్బుల్లాపూర్, జనవరి 22, (తెలంగాణ దిశ):**కుత్బుల్లాపూర్ షాపూర్ హెచ్ఎంటి కాలనీలో గురువారం వాక్సాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన, విలువల ఆధారిత విద్యను అందించడమే లక్ష్యంగా వాక్సాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు నైతిక విలువలను విద్యార్థులకు అందిస్తే వారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పలు సంస్కరణలు చేపడుతోందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో గ్లోబల్ సిటిజన్ షిప్ ను పెంపొందించడమే లక్ష్యంగా జాతీయ, అంతర్జాతీయ ఆలోచనలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ విద్యా ప్రణాళికలతో ఆకర్షణీయమైన ప్రాక్టికల్ టీచింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. స్టీమ్, డిజైన్ థింకింగ్,ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి నైపుణ్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూవిద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలతో పాటు భావోద్వేగ వికాసానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో సువిశాల క్రీడా మైదానం ఏర్పాటు చేయడం విశేషమని



పేర్కొన్నారు. విద్యార్థుల కోసం బాస్కెట్ బాల్, టెన్నిస్ కోర్టులు, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక సేఫ్టీ, సెక్యూరిటీ సిస్టమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే క్రికెట్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ తో పాటు ఆర్ట్స్, మ్యూజిక్, డ్రామా, డాన్స్, డిజిటల్ ఆర్ట్స్ వంటి కో-కర్రిక్యులర్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల గడువు పొడిగింపు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ దిశ) :**తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యా శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతి ప్రవేశాలతో పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును పొడిగించినట్లు హైదరాబాద్, రంగారెడ్డి రీజియన్ రీజనల్ కోఆర్డినేటర్ కె . నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు ఆసక్తిగల అభ్యర్థులు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాలలో లేదా అధికారిక వెబ్ సెట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం బోధన అందించే ఈ గురుకులాల్లో చేరాలనుకునే అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం సంబంధిత వెబ్ సైట్ ను సంప్రదించాలని కోరారు.

# మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సూపర్ వైజర్లు, బిఎల్ఓను సస్పెండ్ చేస్తాం

**- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**








**మల్కాజిగిరి, జనవరి 22, (తెలంగాణ దిశ) :**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే సూపర్ వైజర్లను, బిఎల్ఓను సస్పెండ్ చేయడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఓటరు జాబిత అనుసంధాన ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మన జిల్లా చివరి స్థానంలో ఉందని, ఈనెలాఖరు వరకు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధించాలని సూపర్ వైజర్లను ఆదేశించారు.
తమ తమ బిఎల్ఓతో సమావేశమై వారికి ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సూపర్ వైజర్లదే అన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పై సింగిల్ నంబరు శాతం ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు వైద్య, వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాని వారి స్థానంలో చురుకుగా పనిచేసే వారిని నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఈఆర లు పూర్తి బాధ్యత తీసుకొని సూపర్ వైజర్లకు, బిఎల లకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.
బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యంవహించిన వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.
ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ ఝుకీరా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి తహాసీల్దారు సీతారామ్, ఏఈఐఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంత ప్రజల భద్రత కోసం కీలక అడుగు

**- కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నాయకులు**
**- నెమలి అనిల్ కుమార్**





**మల్లాపూర్, జనవరి 22, (తెలంగాణ దిశ) :**మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో మాణిక్చంద్ రోడ్ నుంచి నాచారం రోడ్ వరకు సరైన వీధి దీపాలు లేక పోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నాయకులు నెమలి అనిల్ పేర్కొన్నారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో నెమలి అనిల్ ఆధ్వర్యంలో గురువారం ఐలా కమిషనర్ ఎ. ప్రభాకర్, ఐలా మేనేజర్ విజయ్ కుమార్ లను కలిసి కొత్త వీధి దీపాల ఏర్పాటు కోసం వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మాణిక్ చాంద్ రోడ్డు, శాహీ ఎక్స్ పోర్ట్స్, రహేజా, విస్టాస్, నాచారం ఎక్స్ రోడ్స్ వరకు సరైన లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి వేళ ప్రమాదాలు, భద్రతా సమస్యలు పెరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల భద్రత, ప్రజల రక్షణతో పాటు పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి దృష్ట్యా తక్షణమే వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కేవలం మాటలకే పరిమితం కాకుండా, అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కారం చేసే వరకు పోరాటం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు . మల్లాపూర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వుండం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధర్మో రక్షతి సభను విజయవంతం చేయాలి

**చర్లపల్లి, జనవరి 22, (తెలంగాణ దిశ) :**ఈ నెల 24న శనివారం మధ్యాహ్నం 2 గంటలకు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ గణేష్ చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్మో రక్షతి సభను విజయవంతం చేయాలని భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్లా ప్రభాకర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు ప్రతి హిందువు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత ఈ సభలో పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్మ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. సమాజంలో ధార్మిక విలువలు కాపాడాలంటే ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని, ఈ సభ ఆ దిశగా ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. బాలాపూర్ పరిసర ప్రాంతాలతో పాటు హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, కార్యకర్తలు, ధార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని




ఏర్పాట్లు పూర్తయ్యాయని చల్లా ప్రభాకర్ వెల్లడించారు. ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందరూ కుటుంబ సమేతంగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ డివిజన్ అధ్యక్షుడు అప్పి, శ్రీ చక్రిపురం అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు గడ్డల పాండు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అశోక్, గౌరవ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, సలహాదారుడు పుట్ట సహదేవ్ గౌడ్ యాకయ్య, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, సీనియర్ నాయకుడు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, వినోద్, నాయిని రాజు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రామ్ లల్లా ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ప్రసాద వితరణ...

**- రెండేళ్ల రామ్ లల్లా ప్రతిష్ఠ వేడుకలు కాప్రాలో భక్తి వెల్లువ**





**కాప్రా, జనవరి 22, (తెలంగాణ దిశ) :**అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి మందిరంలో రామ్ లల్లా ప్రతిష్ఠకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని కమలానగర్ సత్తిరెడ్డి గల్లీలో భక్తి శ్రద్ధలతో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. స్థానిక వ్యాపార సంస్థల యాజమాన్యాలు, వ్యాపారులు పరస్పర సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా శ్రీరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణలు, రామనామ జపంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.రామ్ లల్లా ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ఈ తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువతతో పాటు ప్రజల్లో భక్తి భావనలు మరింత బలపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా సాగేందుకు స్థానికులు సహకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, దుకాణాల యాజమాన్యాలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కలెక్టరేట్ లో జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహన కార్యక్రమం





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ దిశ) :**జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని వివిధ విభాగాల ఉద్యోగులు సిబ్బంది ఓటర్ల చైతన్య అవగాహన కార్యక్రమంలో పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా ఆటలు పాటల పోటీలతో కలెక్టరేట్ ప్రాంగణం కోలాహాలంగా మారింది. ఓటర్ల అవగాహన కార్యక్రమం పై మహిళా ఉద్యోగులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మహిళలకు రంగోలి, స్పూన్, నిమ్మకాయ, తడాట, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. అదే విధంగా పురుషులకు చెస్,క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్తదితర పోటీలను నిర్వహించారు. జిల్లాలో ప్రతి ఒక్క ఉద్యోగి ప్రత్యేక చొరవ తీసుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరిని ఓటరుగా నమోదు చేయించాలని కోరారు. ప్రతి ఎన్నికలలో విధిగా తమ ఓటును వినియోగించి ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు అవ్వాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునే విధంగా చైతన్యవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఎం. సాంబశివరావు, డీవైస్సీ డిఓ వినోద్ కుమార్, డిబిసిడిఓ ఝాన్సీ రాణి, జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో ప్రవేశాల కోసం వెబ్ సైట్ ప్రారంభం






**మేడ్చల్, జనవరి 22, (తెలంగాణ దిశ) :**జిల్లాలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యనభ్యసించేందుకు ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకై వెబ్ సైట్ను జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి (రెవెన్యూ) ప్రారంభించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో డిఎండ బ్ల్యూఓ జి. కాంతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలల కరపత్రాలు, బ్యానర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టిజిఎంఆర్ ఐఎస్ పాఠశాలలు, కళాశాలల్లో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఐదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు తమ పేర్లను ఈ వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.
అన్ని ఆధునిక మౌలిక వసతులతో పాటు ఐఐటి జేఈఈ, ఎన ఈటి, ఎంసెట్, సిఎల్టి, యుపీఎస్ సీ ఎన్డీఏ వంటి పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మైనారిటీ, మైనార్టీయేతర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా మైనారిటీ పాఠశాల,కళాశాలల మేడ్చల్ ప్రిన్సిపాల్ ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పాకిస్తాన్ 4 ముక్కలేనా

అఫ్ఘానిస్థాన్ హెచ్చరికలు, గాజా వివాదం, బలూచిస్థాన్‌లో తిరుగుబాటు, ఆర్థికంగా కుదేలు కావడం వంటి వాటితో ప్రస్తుతం పాకిస్థాన్ తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. నలువైపులా సవాళ్లతో సతమతమవుతున్న పాక్ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అఫ్ఘానిస్థాన్ నుంచి వస్తున్న హెచ్చరికలు ఒక వైపు, మరోవైపు గాజా ఒప్పందానికి మద్దతు పలకడంపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు పాక్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాక్‌లో వేర్పాటువాద ఉద్యమాలు పెరుగుతున్నాయా అన్న సందేహాలు వస్తున్నాయి. ఈ పరిస్థితులకు తోడు, "పక్కలో బల్లెం"లా మారిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రోజుకో దాడితో పాకిస్థాన్‌ను చావుదెబ్బ కొడుతోంది. బలూచిస్థాన్‌లో నిరంతరం కొనసాగుతున్న ఈ తిరుగుబాటు దేశ భద్రతకు పెను సవాలుగా మారింది. అంతేకాకుండా, పాకిస్థాన్ సొంత గడ్డపైనే అనేక ప్రాంతాలలో వేర్పాటువాద ఉద్యమాలు ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి. కిస్తాన్ లోని పలు కీలక నగరాల్లో ప్రస్తుతం తీవ్ర హింస చెలరేగుతోంది. గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఎఖ సంస్థ చేపట్టిన భారీ ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. లాహోర్, ఇస్లామాబాద్, పెషావర్, క్వెట్టాతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా, ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీని ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. లాహోర్ నగరంలో పోలీసుల కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అఫ్గానిస్తాన్ తూర్పు కునార్ ప్రావిన్స్‌లోని డ్యూరాండ్ లైన్ వెంబడి, పక్టియా, దక్షిణ హెల్మండ్ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక పోస్టులపై దాడులు జరిగాయని తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిందితాలిబాన్ దళాలు తేలిక నుంచి భారీ ఆయుధాలతో దాడి చేశాయని, ఇది ఇరుపక్షాల మధ్య తీవ్రమైన పోరాటానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. అఫ్గానిస్తాన్ నుంచి జరిగిన దాడులను పాకిస్తాన్ సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. బలూచిస్థాన్ లోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రల్, బారామ్ చాహ్ వంటి ప్రదేశాలపై ఎలాంటి కవ్వింపులు లేకపోయినా తాలిబాన్ దళాలు కాల్పులు జరిపాయని తెలిపాయి. సరిహద్దుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్తాన్ లోని కుర్రం జిల్లాకు చెందిన ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ, ఇరువైపులా భారీ ఆయుధాలతో కాల్పులు జరుగుతున్నాయని, ఇప్పటిదాకా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు. పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. ఃఒం వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై ఃఒం దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ఃఒం ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు. కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్–ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్–నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. "పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు.." అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ. ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే, పాకిస్థాన్ త్వరలో అనేక ముక్కలుగా విడిపోనుందా అనే ప్రశ్నలు బలపడుతున్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలు పాకిస్థాన్ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ సవాళ్లను పాకిస్థాన్ ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందో, భవిష్యత్తులో ఈ దేశం ఏ దిశగా పయనిస్తుందో

# ఘనంగా వికీపీడియా 25వ వార్షికోత్సవ వేడుకలు

**హైదరాబాద్,జనవరి 22, (తెలంగాణ దిశ):** ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఉచితంగా జ్ఞానం అందించాలి అనే లక్ష్యంతో 2001 జనవరిలో వికీపీడియా ప్రారంభమై 2026 జనవరి నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గచ్చిబౌలి ట్రిపుల్‌టీ – హైదరాబాద్‌లోని కోహ్లి రీసెర్చ్ బ్లాక్ (కేఆర్‌బీ) ఆడిటోరియంలో ఓపెన్ నాలెడ్జ్ ఇనీషియేటివ్స్ టీమ్ ఆధ్వర్యంలో 'హైదరాబాద్ సెలెబ్రేట్స్ వికీపీడియా' పేరిట 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వికీపీడియా సహ వ్యవస్థాపకుడు జిమ్మీ వేల్స్, ఐఐఐటీ ప్రొఫెసర్ వాసుదేవ వర్మలు వికీపీడియా చేస్తున్న కార్యక్రమాలపై వారి సందేశాలిచ్చి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వికీమీడియన్ ఆఫ్ ద ఇయర్ ఆనరబుల్ మెన్షన్ పురస్కారం పొందిన భారతీయ వికీమీడియన్ నితేష్ గిల్ కార్యక్రమంలో మాట్లాడారు.

ప్రముఖ భారతీయ వికీమీడియన్ తన్వీర్ హాసన్ వికీపీడియా 25వ జన్మదినం సందర్భంగా ఈ ప్రాజెక్టుకు తాను రాసిన లేఖను వినిపించారు. "వికీమీడియా ఇన్ హైదరాబాద్: ఎ జర్నీ ఆఫ్ ఓపెన్ నాలెడ్జ్" పేరిట ఓపెన్ నాలెడ్జ్ ఇనీషియేటివ్స్ ప్రోగ్రామ్ మేనేజర్ పవన్ సంతోష్ రూపొందించిన డాక్యుమెంటరీలో నగరంలోని గోల్డెన్ థ్రెషోల్డ్ (అబిడ్స్), రవీంద్రభారతి, ఐఐఐటీ హైదరాబాద్ ఎలా వికీపీడియా కార్యకలాపాలకు కేంద్రం కావడం, అంతర్జాతీయ స్థాయిలో వికీమీడియా టెక్నాలజీ సమ్మిట్, జాతీయ స్థాయిలో వికీకాన్ఫరెన్స్ ఇండియా వంటి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించడం వంటివి ప్రదర్శించారు. వికీమీడియన్స్ యర్రా రామారావు, విజె సుశీల, ప్రొ. రాధికా మామిడి, డాక్టర్ రాజశేఖర్, బత్తిని వినయ్ కుమార్ గౌడ్, ప్రణయ్ రాజ్ వంగరిలు ఈ కార్యక్రమం లో సందేశం వినిపించారు. అనంతరం పబ్లిక్ డొమైన్ దినోత్సవాన్ని నిర్వహించి, వికీపీడియా 25వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. తాము రూపొందించిన భారతీయ వికీమీడియాల డాష్ బోర్డును నివాస్ రామిశెట్టి, కృష్ణచైతన్య వెలగా విడుదల చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వికీపీడియా ద్వారా ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో, అలాగే ఇక్కడ తెలుగు వికీపీడియా మాతృభాషలో సమాచారం అందడం సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతోందని, స్వచ్ఛంద వాలంటీర్స్ అంత కలిసి నిర్మించిన ఒక విశిష్ట విజ్ఞాన వేదికగా నిలిచిందని వక్తలు అన్నారు. మాతృభాషలో జ్ఞానం అందించే ఈ వేదిక తెలుగు సంస్కృతిని పరిరక్షించడంలో, విలువైన సమాచారాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేఐ నిర్వాహకులు పవన్ సంతోష్, తన్వీర్, నితీష్ గిల్, నివాస్, కృపాల్ కశ్యప్ తదితరులు పాల్గొన్నారు.



# జెఈఈ (మెయిన్) పరీక్షలను సజావుగా నిర్వహించాలి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ దిశ)** :జెఈఈ (మెయిన్) 2026 పరీక్షల నిర్వహణలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఉప్పల్, ఫీర్జాదిగూడ, మేడిపల్లి మండలాలలోని జెఈఈ (మెయిన్) 2026 పరీక్షా కేంద్రాలను ఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు పకడ్బందీగా ఏలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచీలు తీసుకు రావద్దని, కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర ఎస్ ప్యాకెట్లతో మెడికల్ టీం ఏర్పాటు చేసారా అని, పరీక్షా 144 సెక్షన్ అమలు చేస్తున్నారా అని ఆరా తీసారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ



**కీసర,జనవరి 22, (తెలంగాణ దిశ)** :శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీన రసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. కీసర మండల మాజీ ఎంపీపీ మల్లారపు ఇందిరా, ధర్మకర్త శ్రీహరిలతో కలసి పంపిణీ చేసిన అనంతరం మల్లారపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజంలో పరిశుభ్రతను కాపాడే పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవని అన్నారు. వారి కష్టం, త్యాగం వల్లనే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాల్సిన బాధ్యత ఉందని, సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.
పేదలు, అవసరమైన వారికి చేయూత నివ్వడమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య సిబ్బందికి కొంతైనా సహాయం అందించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన వెల్లడించారు. కార్యక్రమం చివర్లో లబ్ధిదారులు ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మార్కండేయ జయంతి





**కుత్బుల్లాపూర్, జనవరి 22, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ లోని శ్రీ శివ మార్కండేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో గురువారం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పద్మశాలి సంఘం గాజులరామారం డివిజన్ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత హాజరై శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తెలంగాణ సాయి ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడే రాజశేఖర్, పద్మశాలి సంఘం గాజులరామారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్, రుద్ర దూలప్ప, బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు నీళ్లు.. కమర్షియల్ షట్టర్ల నిర్మాణాలు





**నాగారం, జనవరి 22, (తెలంగాణ దిశ)** : ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ రామకృష్ణ నగర్ కాలనీ హెచ ఎటి నగర్ రోడ్ నెంబర్ 4 లో ఎలాంటి అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా షట్టర్లు నిర్మిస్తున్న సర్కిల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ లో కిందిస్థాయి సిబ్బంది అందిన కాడికిదండు కుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు దర్జాగా అక్రమంగా కమర్షియల్ షట్టర్ల నిర్మిస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ ఎంసికి రావలసిన ఆదాయానికి గండి పడుతుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు కొందరు తోట ముఠా రాజకీయ నాయకులు అండగానిలుస్తూ ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిహెచ ఎంసి ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నట్టేట ముంచేస్తున్న 'స్టార్ హెల్త్'? తీవ్ర ఆందోళనలో పాలసీదారులు




వైద్య ఖర్చులు పెరుగుతున్న ఈ రోజుల్లో ప్రజలు క్యాష్‌లెస్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. అత్యవసర సమయంలో ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇన్సూరెన్స్ కంపెనీ నేరుగా హాస్పిటల్ బిల్లులు భరించే అవకాశం ఉండటంతో పాలసీదారులు ఆర్థిక భారం నుంచి తప్పించుకునే అవకాశం ఉందని భావించి వేలాది రూపాయలు చెల్లించి ఈ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారు. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో తక్షణ చికిత్స పొందే సౌకర్యం, పేపర్‌వర్క్ తగ్గింపు, అనుకోని ఖర్చుల భయం లేకపోవడం, కుటుంబ ఆర్థిక స్థితి కాపాడుకోవడం వంటి కారణాల వల్లే వీటి డిమాండ్ రోజురోజుకీ పెరుగుతోంది. అయితే, ఇలాంటి వారి అవకాశాన్ని సొమ్ము చేసుకుంటున్న స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్.. పాలసీదారులకు మాత్రం సేవలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందుతోంది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులు క్లెయిం చేసుకునే సమయంలో చికిత్సల ధరలను తగ్గించాలంటూ ఒత్తిడి చేయడం, డాక్టర్ల క్లినికల్ నిర్ణయాలపై అసంబద్ధమైన ప్రశ్నలతో పాటు నగదు రహిత క్లెయింలకు ఆమోదం తెలిపి తుది బిల్లులో అడ్డమైన కోతలు విధించడం వంటి చర్యలతో పాటు నగదు రహిత చికిత్సలను అకస్మాత్తుగా ఉపసంహరించుకోవడం చేస్తున్నట్లు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీంతో క్యాష్ లెస్ చికిత్స కోసం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న పాలసీదారులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ తీరు ఆది నుంచి ఇలాగే ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టార్ హెల్త్ వ్యవహారంపై అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏ.హెచ్.పీ.ఐ) ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. . ఈ సంస్థను నమ్మి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న అనేకమంది పాలసీదారులను మోసం చేస్తోందని ఏ.హెచ్.పీ.ఐ ఆరోపించింది. దీంతో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ విధానాలపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వైద్యవర్గాలు కోరుతున్నాయి. అనేక మంది పాలసీదారులు సైతం ఈ సంస్థ తీరుపై ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే స్టార్ ప్రతినిధులకు ఫోన్ చేసి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. వెంటనే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్రమ పద్ధతులను అవలంబిస్తోందని ఆరోపిస్తూ.. సంస్థకు సంబంధించిన క్యాష్ లెస్ సేవలను అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏ.హెచ్.పీ.ఐ) రద్దు చేసే అవకాశం ఉంది. ఇదే విషయంపై ఆసుపత్రుల సంఘం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. 15,000కు పైగా ఆసుపత్రులకు ప్రాతినిధ్యం వహించే ఏ.హెచ్.పీ.ఐ.. స్టార్ హెల్త్ సంస్థతో సెప్టెంబర్ 22లోగా ఒక ఒప్పందం కుదరకపోతే, ఆ రోజు నుంచి పూర్తిగా స్టార్ హెల్త్ పాలసీదారులకు క్యాష్ లెస్ సేవలను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. గతంలో, బజాజ్ అలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలు కూడా ఏ.హెచ్.పీ.ఐతో ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నాయి. అయితే చర్చల ద్వారా ఆ సమస్యలను పరిష్కరించుకున్నాయి. కానీ స్టార్ హెల్త్ తీరు మాత్రం సక్రమంగా లేదని ఏ.హెచ్.పీ.ఐ భావిస్తోంది.

# భారీగా పెరిగిన బంగారం ధరలు...!

ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, ట్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు భారీ షాక్ తగిలింది.

## ఘనంగా బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు

# బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు





**కాప్రా, జనవరి 22, (తెలంగాణ దిశ):** బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం కాప్రా మల్లారెడ్డి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బైరి నవీన్ గౌడ్ కు మేళతాళాలు, భాజాభజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు బిఆర స్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు బైరి నవీన్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బైరి నవీన్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ, కాప్రా డివిజన్ లో బిఆర స్ కు బలమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ పార్టీకి, ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం బైరి నవీన్ గౌడ్ మాట్లాడుతూ తనపై అభిమానంతో జన్మదిన వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తానని, కాప్రా డివిజన్ అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బండారి నీలంరెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, గిల్ బర్ట్, మురళి పంతులు, ఇంద్రయ్య, నేమూరి మహేష్ గౌడ్, మరాఠా రవీందర్ రావు, డివిజన్ స్థాయి నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అంతా.. నా ఇష్టమంటూ...

# రాత్రికి రాత్రే షెడ్డు నిర్మాణం...

**కీసర... అంకిరెడ్డిపల్లి ప్రధాన రహదారి ఆనుకొని అక్రమ షెడ్ నిర్మాణం..**

- కీసర సర్కిల్ కు కూత వేటు దూరంలో అక్రమ షెడ్ నిర్మాణం..
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న డిప్యూటీ కమిషనర్..?
- జిహెచ్ఎంసి ప్లానింగ్ అధికారులు...?

**కీసర,జనవరి 22, (తెలంగాణ దిశ) :** కీసర సర్కిల్ ప్రధాన రహదారిని అనుకొని కీసర నుండి అంకిరెడ్డిపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణం జరుగుతుంది. సర్కిల్ కిందిస్థాయి సిబ్బంది అందిన కాడికి దండు కుంటూ వారి కనుసన్నల్లో దర్జాగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేస్తుంటే సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. జిహెచ ంసి టౌన్ ప్లానింగ్ లో అక్రమ నిర్మాణాలు అంతు చిక్కడం ప్రశ్నలా మారింది..

ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న అధికారుల వల్ల ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. కీసర డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల కారణంగా ఖజానాకు గండి పడుతుంటే కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారనేది అంతు చిక్కని ప్రశ్నలుగా మిగిలాయి. షెడ్డు యజమాని అనుమతులున్నాయాంటూ ధీమాగా షెడ్డు నిర్మాణం చేస్తుంటే జిహెచ ంసి టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహించడం దేనికి సంకేతం.. ఈ అక్రమ నిర్మాణంపై సంబంధిత జిహెచ ంసి టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# పబ్లిక్ ఇష్యూ యోచనలో మెడికవర్ హాస్పిటల్

వచ్చే ఏడాది తమ సంస్థను ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు తెచ్చే యోచనలో ఉన్నామని మెడికవర్ హాస్పిటల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) అనిల్ కృష్ణ వెల్లడించారు. సంస్థ వ్యాల్యూయేషన్ ఒక బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8800) ఉండొచ్చని అంచనా వేస్తున్నామన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. సంస్థ విస్తరణ ప్రణాళికలను ప్రకటించారు. ప్రస్తుతం తమకు 23 హాస్పిటల్స్ ఉన్నాయని.. మంగళవారం సికింద్రాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించడం ద్వారా 24కు చేరనున్నాయని వెల్లడించారు. దీన్ని 100 కోట్ల పెట్టుబడితో.. 300 పడకలతో అందుబాలోకి తెచ్చామన్నారు. దీంతో మొత్తం పడకలు 5800కి చేరనున్నాయని చెప్పారు. త్వరలోనే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ కోకాపేటలో మరో హాస్పిటల్ అందుబాటులోకి రానుందన్నారు. తమ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.1850 కోట్ల టర్నోవర్ నమోదు చేశామని చెప్పారు. ప్రస్తుతం 2025-26లో రూ.2,000 కోట్ల మేర సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 6300 బెడ్లకు విస్తరించనున్నామని చెప్పారు. ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లో రూ.150 కోట్లతో తెస్తోన్న హాస్పిటల్‌లో 500 పడకల సామర్థ్యంతో రానుందన్నారు. దీంతో 25 ఆసుపత్రులకు చేరనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ప్రస్తుతం తాము కార్యకలాపాలు కలిగిన ఉన్న ప్రధాన నగరాలు సహా ద్వితీయ శ్రేణీ నగరాల్లో మరొన్ని కొత్త హాస్పిటళ్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.




# 26 శాతం క్షీణించిన వాణిజ్య లోటు..!



దేశ ఎగుమతులు వరుసగా రెండో నెలా పుంజుకున్నాయి. సోమవారం ప్రభుత్వ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఆగష్టులో దేశ ఎగుమతులు 6.7 శాతం పెరిగి 35.1 బిలియన్ డాలర్ల(రూ. 3.09 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. అంతకుముందు జూలై నెలలో ఇవి 37.24 బిలియన్ డాలర్లు(రూ. 3.28 లక్షల కోట్లు) గా ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దిగుమతులు 10.1 శాతం తగ్గి 61.6 బిలియన్ డాలర్ల(రూ. 5.43 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. దీంతో ఆగస్టులో భారత వాణిజ్య లోటు 26.5 బిలియన్ డాలర్లు(రూ. 2.34 లక్షల కోట్లు)గా ఉందని, అంతకుముందు నెలలో ఇది 27.35 బిలియన్ డాలర్లు(రూ. 2.41 లక్షల కోట్లు)గా నమోదైంది. గతేడాది ఆగష్టులో నమోదైన వాణిజ్య లోటు 35.64 బిలియన్ డాలర్ల(రూ. 3.14 లక్షల కోట్ల)తో పోలిస్తే ఈసారి 25.7 శాతం క్షీణించింది.

# స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న లాభాలకు సోమవారం బ్రేక్ పడింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండటంతో ప్రధాన సూచీలు స్వల్ప నష్టాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. అయితే, జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశీయ వినియోగం బలంగా ఉండటంతో మార్కెట్లు పెద్దగా పడిపోకుండా నిలదొక్కుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 118.96 పాయింట్లు నష్టపోయి 81,785.74 వద్ద స్థిరపడింది.

# గుండెపోటు.. ప్రధాన కారణం ఆహారమేనా



ప్రస్తుతం చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. దీంతో వైద్యులు మంచిపోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే రోజూ వారీ ఆహారపు అలవాట్లే గుండే పోటు ప్రమాదాన్ని నిశ్శబ్దంగా పెంచుతున్నాయని చెబుతున్నారు కార్డియాలజిస్ట్ నిపుణులు. కాగా,గుండెపోటు రాకుండా ఉండాలంటే

మరీ ముఖ్యంగా అధిక ఉప్పు, అధిక చక్కెరలు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నట్లు కార్డియాలజిస్ట్ నిపుణులు చేసిన ఓ సర్వేలో వెల్లడైనట్లు తెలుపుతున్నారు. కాగా ఏ ఆహారాలకు దూరం ఉండాలంటే అల్ట్రా-ప్రాసెస్డ్ స్నాక్స్, ప్రాసెస్ చేసిన ఫుడ్, భోజనం గట్ బాక్టీరియాను అంతరాయం కలిగిస్తాయంట. అంతే కాకుండా ఇది గుండెపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. మనం ప్రతి రోజూ తీసుకునే ఆహారమే మన గుండెపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసినటువంటి ఆహారపదార్థాల వలన తెలియకుండానే మనమే గుండె సమస్యలను కొనితెచ్చుకుంటున్నామంట. మరీ ముఖ్యంగా అధిక ఉప్పు, అధిక చక్కెరలు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నట్లు కార్డియాలజిస్ట్ నిపుణులు చేసిన ఓ సర్వేలో వెల్లడైనట్లు తెలుపుతున్నారు. కాగా ఏ ఆహారాలకు దూరం ఉండాలంటే అల్ట్రా-ప్రాసెస్డ్ స్నాక్స్, ప్రాసెస్ చేసిన ఫుడ్, భోజనం గట్ బాక్టీరియాను అంతరాయం కలిగిస్తాయంట. అంతే కాకుండా ఇది గుండెపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అధికంగా ప్రాసెస్ చేసిన ఫుడ్ తినడం వలన జబ్బులు,జీవక్రియ సమస్యలు ఎక్కువగా వస్తాయని అందుకే సాధ్యమైనంత వరకు వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. ఎర్ర మాంసం , గుడ్లను కూడా ఎక్కువగా తీసుకోకూడదంట. ఈ ఆహారాలు ఎహీూ స్థాయిలను పెంచుతాయి, దీని వలన చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోయి, గుండెకు రక్తప్రవాహం సరిగా జరగదంట.

అందువలన ఇది గుండెపోటుకు కారణం అయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉన్నందున, వీలైనంత వరకు ఈ రకం ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు. కొంత మంది ఆహారంలో ఉప్పును ఎక్కువగా తీసుకుంటుంటారు. అయితే ఇలా తీసుకోవడం ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఉప్పు అధికంగా తీసుకోవడం వలన ఇది రక్తపోటు పెరగడానికి కారణం అవుతుందంట.

ఇది గుండె ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదని, వీలైనంత వరకు మాసంహారంల, లేదా ఎలాంటిఆహార పదార్థాలు తిన్న అందులో ఉప్పు అధిక మొత్తంలో లేకుండా చూసుకోవాలంట. స్విట్స్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు. చాలా మంది ఎంతో ఇష్టంగా స్వీట్స్ తింటుంటారు. ఇక చాలా మంది రాత్రి డిన్నర్ చేసిన తర్వాత స్వీట్స్ తినడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపుతారు. కానీ ఇది ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. దీని వలన రక్తంలో చక్కర స్థాయిలు విపరీతంగా పెరుగుతారంట. అంతే కాకుండా దీని వలన త్వరగా బరువు పెరిగే ఛాన్స్ ఉన్నదంట.

# ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే...



## చక్కటి ఆరోగ్యం, మెరిసే అందం మీ వెంటే..!

శతాబ్ధాల కాలం నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. ఇవన్నీ మన శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో కొన్నింటిని మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ప్రకృతిలో లభించే అనేక రకాల మొక్కలు, చెట్లు ఆయుర్వేద ఔషధాలుగా పనిచేస్తాయి. శతాబ్ధాల కాలం నుంచి మన ఆయుర్వేదంలో ఎన్నో రకాల మొక్కలను పలు రకాల చికిత్సలకు మెడిసిన్‌గా వాడుతున్నారు. ఇవన్నీ మన శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో కొన్నింటిని మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు.

పుదీనా: పుదీనా ఆకులు.. వీటి వాసన చూస్తేనే మూడ్ అంతా రిఫ్రెష్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. వంటల్లోనూ మంచి రుచి, వాసన అందించడానికి పుదీనాను వాడుతుంటారు. పుదీనా వంటల టేస్ట్ పెంచడానికే కాదు.. మన ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. రోజూ కొన్ని పుదీనా ఆకులు మన ఆహారంలో భాగంగా తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా టీ, సాస్, స్వీట్లు మొదలైన వాటికి రుచి, సువాసన కోసం దీన్ని కలుపుతారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఉబ్బరం తగ్గిస్తుంది.

కరివేపాకు: పప్పు, సాంబారు వంటి అన్ని వంటకాల్లో కరివేపాకు వాడతారు. కరివేపాకు ఆకులలో క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, జింక్, పీచు పోషకాలతోపాటు విటమిన్-సి, విటమిన్-బి, విటమిన్-ఇలు అధికం. రోజూ దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బోలెడన్ని ప్రయోజనాలు పొందుతారు. మధుమేహులకు ఇది సరైన ఆహారం. నాడీసంబంధిత వ్యాధుల్నీ, క్యాన్సర్లనీ అడ్డుకుంటుందట. ఇందులో ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

లెమన్ గ్రాస్: సువాసనతో కూడిన మొక్క లెమన్ గ్రాస్. దీన్ని టీ, సూప్, థాయ్ వంటకాల్లో వాడతారు. ఈ మొక్క ఔషధ గుణాలతో నిండి ఉంది. యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్. ఇన్ఫెక్షన్, బ్యాక్టీరియా నుండి శరీరాన్ని రక్షిస్తుంది. లెమన్ గ్రాస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. రక్తంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ లెవల్స్ ను కూడా తగ్గిస్తుంది. ఈ లెమన్ గ్రాస్‌లో అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి శరీరంలోని ఇమ్యూనిటీ వ్యవస్థను పటిష్ట పరుస్తుంది. వ్యాధులు, రోగాలతో పోరాడే శక్తిని ఇస్తాయి.

గిలోయ్: రోగనిరోధక శక్తిని పెంచే గుణాలకు ప్రసిద్ధి చెందినది గిలోయ్. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తిప్పతీగ లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. వీటిని మెడిసిన్స్ తయారీలో కూడా ఉపయోగిస్తారు. తిప్పతీగ ఆకులను రోజుకు రెండు తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని బాగా పెంచి ఎక్కువ వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. డయాబెటిక్ సమస్యలు ఉన్నవారు తిప్పతీగ చూర్ణం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం తీసుకుంటే షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చు.

తులసి: హిందూ మతంలో తులసికి ప్రత్యేక ప్రముఖ్యత ఉంటుంది. వారిలో దాదాపు ప్రతి ఒక్కరి ఇంటి ముంగిట తులసి చెట్టు కనిపిస్తుంది. ఎందుకంటే తులసి చెట్టును లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తారు. అందుకే ప్రతిరోజూ తులసి చెట్టుకు నీరు పోసి ఉదయం, సాయంత్రం దీపాలు వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. అయితే, తులసి మొక్క కేవలం మతపరమైన ప్రాముఖ్యతలకు మాత్రమే కాదు..గిలోయ్: రోగనిరోధక శక్తిని పెంచే గుణాలకు ప్రసిద్ధి చెందినది గిలోయ్. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తిప్పతీగ లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. వీటిని మెడిసిన్స్ తయారీలో కూడా ఉపయోగిస్తారు. పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. తులసికి అనేక ఔషధ గుణాలున్నాయి. ఇది మీ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది, దగ్గును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

# గుండెను కాపాడుతున్న వెల్లుల్లి



వెల్లుల్లి లేనిది వంటిల్లే ఉండదు. చాలా వరకు ప్రతి ఒక్కరి ఇంట్లో వెల్లుల్లి ఉంటుంది. ఇంది వంట్లో వేయడం వలన ఆహారపదార్థాలకు మంచి రుచిని ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మరీ ముఖ్యంగా వెల్లుల్లి ఎక్కవగా తినడం వలన ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట.వెల్లుల్లి లేనిది వంటిల్లే ఉండదు. చాలా వరకు ప్రతి ఒక్కరి ఇంట్లో వెల్లుల్లి ఉంటుంది. ఇంది వంట్లో వేయడం వలన ఆహారపదార్థాలకు మంచి రుచిని ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మరీ ముఖ్యంగా వెల్లుల్లి ఎక్కవగా తినడం వలన ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట. వెల్లుల్లి రక్తపోటును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అధిక రక్తపోటు గుండెపోటు, స్ట్రోక్‌లకు ప్రధాన ప్రమాద కారకం.దీని వల్లనే చాలా మంది గుండె పోటుకు గురి అవుతున్నారు. అయితే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం లేదా సప్లిమెంట్ రూపంలో తీసుకోవడం వలన ఇది రక్తనాళాల నుంచి రక్తప్రవాహాన్ని మెరుగు పరిచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందంట.

వెల్లుల్లిలోని సారం, సిస్టోలిక్, డయాస్టొలిక్ రక్తపోటును తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం వలన ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాకుండా, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. అంతే కాకుండా ఇది ధమనులను శుభ్రపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందువలన ప్రతి ఒక్కరూ, ప్రతి రోజూ తమ ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం వలన ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు నిపుణులు. వెల్లుల్లి కేవలం రుచిని పెంచేది మాత్రమే కాదు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ఔషధ గుణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. వెల్లుల్లిలోని అల్లిసిన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అందుకే వెల్లుల్లిని తప్పని సరిగా తీసుకోవాలి. వెల్లులి ఆహారంలో చేర్చుకోవడం వలన ఇది హృదయ సంబంధ వ్యాధులను దూరం చేయడమే కాకుండా, ఇందులో రోగనిరోధక శక్తిని పెంచే పోషకాల కూడా పుష్కలంగా ఉంటాయి.


వెల్లుల్లిలో విటమిన్లు సి, బి6, మాంగనీస్,సెలీనియం పుష్కలంగా ఉన్నాయి, ఇవన్నీ మెరుగైన రోగనిరోధక పనితీరుకు దోహదం చేస్తాయి. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు,ఫ్లూ వచ్చే అవకాశం తగ్గుతుంది.

# రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి....!



రొమ్ము క్యాన్సర్ ఒక ప్రాణాంతక వ్యాధిగా ఉన్నప్పటికీ.. ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స విజయవంతం అవుతుంది. ప్రతి మహిళా తన శరీరంలో జరిగే మార్పులను గమనించడం ఎంతో అవసరం. రొమ్ము క్యాన్సర్ కు సంబంధించి కనిపించే ముఖ్యమైన లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రొమ్ము క్యాన్సర్ అనేది మహిళల్లో సర్వసాధారణంగా కనిపించే ఆరోగ్య సమస్య. వయసుతో సంబంధం లేకుండా ఎంతో మందిని ఇది ప్రభావితం చేస్తోంది. లక్షణాలను ముందుగానే గుర్తించి.. సరైన వైద్య సహాయం తీసుకుంటే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే ప్రతి మహిళా తన శరీరంలో జరిగే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. రొమ్ము క్యాన్సర్‌కు ముందు కనిపించే కొన్ని ముఖ్యమైన లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రొమ్ముల్లో ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా చిన్న చిన్న వాపులు కనిపించడం సాధారణం కాదు. ఇలాంటి అసాధారణ మార్పు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను కలవడం మంచిది. రొమ్ము చర్మం సాధారణంగా సాఫీగా ఉండాలి. కానీ ఒక్కసారిగా చర్మం లోపలికి లాగబడటం, చిన్న గుంతలుగా మారడం కనిపిస్తే అది హెచ్చరిక కావచ్చు. ఇలాంటి మార్పులు గమనిస్తే వెంటనే డాక్టర్ కి చూపించాలి.

# డార్క్ చాకొలేట్స్ హెల్త్ సీక్రెట్స్ తెలిస్తే..



వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు డార్క్ చాక్లెట్ తినాలి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. డార్క్ చాక్లెట్ తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. అంతేకాదు దీంతో అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల గర్భిణులు తింటే బిడ్డకు కూడా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు సైతం చెబుతున్నారు. అయితే, వైద్యుల సలహా మేరకు ఈ చాక్లెట్స్ తీసుకోవాలి. సాధారణంగానే చాక్లెట్స్ అంటే అందరికీ ఇష్టమే.. చిన్న పిల్లల నుంచి పెద్దలు, ముసలి వాళ్ల వరకు చాక్లెట్స్‌ని ఇష్టంగా తింటూ ఉంటారు.

కానీ కొందరు చాక్లెట్స్ తినటం వల్ల ఆరోగ్యం, దంత సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని భయపడుతుంటారు. కానీ, డార్క్ చాక్లెట్స్ తినటం వల్ల కలిగే లాభాలు తెలిస్తే.. అస్సలు విడిచిపెట్టారు. డార్క్ చాక్లెట్స్‌లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. అయితే, ఇక్కడ కోవా శాతం అధికంగా ఉండే డార్క్ చాకొలేట్‌లు మాత్రమే తినండి. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం.

# రక్తదానం చేయాలనుకుంటున్నారా....



రక్తదానం ఓ గొప్ప దాతృత్వ కార్యం. .

ఒక రక్తపు చుక్క విలువైన ప్రాణాన్ని కాపాడుతుంది. అందుకే అవసరమైన సమయాల్లో రక్తదానం చేసేందుకు లక్షలాది మంది ముందుకొస్తుంటారు. అయితే మీరు కూడా రక్తదానం చేస్తారా రక్తదానం చేసే ముందు కొన్ని ఆహారాలు తప్పక తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రక్తదానం ఓ గొప్ప దాతృత్వ కార్యం.

ఒక రక్తపు చుక్క విలువైన ప్రాణాన్ని కాపాడుతుంది. అందుకే అవసరమైన సమయాల్లో రక్తదానం చేసేందుకు లక్షలాది మంది ముందుకొస్తుంటారు. అయితే మీరు కూడా రక్తదానం చేస్తారా రక్తదానం చేసే ముందు కొన్ని ఆహారాలు తప్పక తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచి రక్తాన్ని ఆరోగ్యంగా చేస్తాయి. అందువల్ల రక్తదానం చేసే ముందు బీట్‌రూట్ తీసుకోవడం మంచిది. అలాగే సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఇనుము శోషణను పెంచుతుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది.

రక్త ప్రసరణను నిర్వహించడానికి సహాయపడుతుంది. గుడ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ప్రోటీన్, విటమిన్ బి12 వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. రక్తదానం చేసిన తర్వాత వచ్చే అలసట, నీరసాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. పాలకూరలో ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి. అందుకే రక్తదానం చేయడానికి ఒకటి లేదా రెండు రోజుల ముందు పాలకూర తీసుకోవడం మంచిది. బాదంలో ప్రోటీన్, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి రక్తదానం చేసిన తర్వాత అలసటను నివారిస్తాయి. నీరు ఎక్కువగా తాగాలి. మన శరీరంలో సగం రక్తం నీటితో తయారవుతుంది. రక్తదాన ప్రక్రియలో మీరు కొంత ద్రవాన్ని కోల్పోయినప్పుడు, రక్తపోటు తగ్గవచ్చు. దీనివల్ల తల తిరుగుతున్నట్లు అనిపించవచ్చు. కాబట్టి నీరు ఎక్కువగా తాగాలి.



# కార్పొరేట్ల గుప్పెట్లో పచ్చని భూములు

**- కర్నూలు జిల్లాలో ఇప్పటికే 20 వేల ఎకరాలు వారి చేతుల్లో**

**- మరో 15 వేల ఎకరాలు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు**

**కర్నూలు,తెలంగాణ దిశ :** అభివృద్ధి, ఉద్యోగాలు, ఉపాధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పచ్చని పంట పొలాలను కార్పొరేట్ల కట్టబెడుతున్నాయి. కర్నూలు జిల్లాలో 2015 నుంచి ఇప్పటికే 20 వేల ఎకరాలు వారి గుప్పిట్లోకి వెళ్లిపోయాయి. మరో 15 వేల ఎకరాలను కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. 2015లో గడివేముల మండలం ఘని, శకునాల గ్రామాల పరిధిలో కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్ పేరుతో ఆరు వేల ఎకరాలను ప్రభుత్వం కేటాయించిం ది. ఈ ప్రాజెక్టును ఒక గిగావాట్స్ ఉత్పత్తి సామర్థ్యంతో ప్రారంభించా రు. అయినా, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. డి-పట్టా భూము లనే పేరుతో రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండానే భూములు తీసుకో వాలని ప్రయత్నించింది. దీనికి వ్యతిరేకంగా సిపిఎం, రైతు సంఘాల పోరాటం ఫలితంగా అప్పటి టిడిపి ప్రభుత్వం చివరికి 1,800 మంది రైతులకు ఎకరాకు రూ.4.20 లక్షల చొప్పున పరిహారం అందించింది. ఓర్వకల్లులోని జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ ప్లాంట్ వల్ల ప్రత్యేక్షంగా 1,100 మందికి, పరోక్షంగా ఆరు వేల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. రెండు వేల ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఆ ప్లాంట్‌ను నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నా రు. ఇప్పటి వరకు సుమారు 3,200 మందికి ఉపాధి కల్పించినట్టు చెబుతున్నారు. అదే మండలంలోని నన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో డ్రోన్ హబ్ కోసం సుమారు 300 ఎకరాలను ప్రభుత్వం బలవంతంగా లాక్కొంది. దీని నిర్మాణ పనులకు ప్రధాని మోడీ ఈ నేడు శంకుస్థాపన చేయనున్నారు. 2018లో ఓర్వకల్లు మండలం గుమ్మితం తండా, పాణ్యం మండలం పిన్నాపురం ప్రాంతాల్లో గ్రీన్‌కో పేరుతో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం 4,500 ఎకరాలను కట్టబెట్టింది. రైతులు సాగు చేసుకుంటున్న రెండు వేల ఎకరాల్లో పట్టాలు ఉన్న వంద మంది రైతులకు చెందిన 500 ఎకరాలకు మాత్రమే ఎకరాకు రూ.8 లక్షల నుంచి రూ.11 లక్షల వరకూ పరిహారాన్ని అందించారు. ఏళ్ల కాలంగా మరో 300 మంది రైతులు 1500 ఎకరాలు సాగు చేసుకుంటున్నా పరిహారం ఇవ్వలేదు. 2022 సెప్టెంబర్‌లో నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో రామ్‌కో పరిశ్రమను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించినప్పుడు దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. ప్రస్తుతం ఆ సంఖ్యలో ఉద్యోగులు ఉన్నా, వారిలో స్థానికులు 300 మందే. కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్‌కు భూములు ఇచ్చిన రైతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 1800 రైతు కుటుంబాలు ఉండగా, 25 మంది ఐటిఐ వారికి, పది మంది డ్రైవర్లకు మాత్రమే అందులో ఉద్యోగాలు కల్పించారు. తాజాగా పత్తికొండ మండలం హొసూరు, పెద్దహుల్తి గ్రామాల్లో సోలార్ విద్యుదుత్పత్తి కోసం టాటా పవర్ కంపెనీ రైతుల నుంచి 1800 ఎకరాలను సేకరిస్తోంది. ఆ ప్రాంతంలో రైతులు వేరుశనగ, ఉల్లి, వాము, జొన్న, కొత్తిమీర తదితర పంటలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మధ్య దళారులు రైతులను మభ్యపెట్టి పంట భూములను కారు చౌకగా ప్రయివేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారు.

ఇప్పటికే రైతుల నుండి దాదాపు వెయ్యి ఎకరాలకు లీజు ఒప్పందం జరిగినట్లు సమాచారం. ఆలూరు, హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి మండలాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సాయిరాం, పెంటాగాన్, దత్తు, టిజివి గ్రూప్ కంపెనీలు కలిసి ఐదు వేల ఎకరాలను రైతుల నుంచి సేకరిస్తున్నాయి. వాటికి తోడు ఓర్వకల్లు మండలం మీదివేముల, కొమరోలు, పాలకొలను, గుట్టపాడు, పూడిచర్ల గ్రామాల్లో 15 వేల ఎకరాలను రైతుల నుంచి లాక్కొని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఎపిఐఐసి సిద్ధం అవుతోంది.

ఆలూరులో రైతుల నుంచి వ్యతిరేకత: ఆలూరు నియోజకవర్గంలో మనేకుర్తి, హులేబీడు, కమ్మరచేడు గ్రామాల రెవెన్యూ పరిధిలో సోలార్ కోసం 192 ఎకరాల సాగు భూమిని రాష్ట్ర ప్రభుత్వం చేసేందుకు సమాయత్తం అవుతోంది. మనేకుర్తికి చెందిన రైతుల నుండి 94.64 ఎకరాలు, హులేబీడు గ్రామానికి చెందిన 82.11 ఎకరాలు, కమ్మరచేడు గ్రామానికి చెందిన 15.016 ఎకరాలు భూసేకరించాలని నిర్ణయించింది. 60 మంది రైతులు భూములు ఇవ్వబోమని తేల్చి చెబుతున్నారు. ఆలూరు మండలం మనేకుర్తిలో సోలార్ గ్రిడ్ కోసం సేకరించే భూమికి తొలుత ఎకరాకు రూ.6 లక్షల పరిహారం ఇస్తామన్నారు. తర్వాత దాన్ని రూ.12 లక్షలకు పెంచారు. తాజాగా రూ.18లక్షలు ఇస్తామనిఅంటున్నారు. అయినా, సరే మా భూములు ఇస్తే తమకు ఆధారం లేకుండా పోతుందని, భూములను ఇచ్చేదే లేదని రైతులు తేల్చి చెబుతున్నారు.

# రోడ్లు బాగుపడేదెప్పుడు

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** మండలంలోని రహదారులు గుంతల మాయంగా మారడంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదర ప్రధాన రహదారితోపాటు మద్దిమడుగు వరకు ఎక్కడ పడితే అక్కడ గుంతలు పడి యమ లోకానికి ద్వారాలుగా ఉన్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా రహదారుల మరమ్మత్తు పనులపై పట్టించుకోలేకపోవడం దురదృష్టకరం.. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మండల పర్యటనకు వచ్చినప్పుడల్లా ఈ రహదారుల గుండానే ప్రయాణం చేస్తున్నా కనీసం పట్టించుకోకపోవడం గమనార్హం. కోతులు పడిన ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి తీవ్రంగా గాయపడిన సంఘటనలు అనేకం. వర్షపు నీరు నిలిచి ఉండడంతో గోతులు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పరిస్థితి.గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే ఎన్నోసార్లు హామీలు ఇచ్చి ఏ రోడ్డు కూడా మరమ్మతులు చేయలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. పదర నుండి మద్దిమడుగు వరకు డబల్ రోడ్డు వేయాలని ప్రయాణికులు, గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.కొంతకాలంగా గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులు బిటిగా మార్చకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిగా మట్టి రోడ్లు కావడం అధిక వర్షాలు కురుస్తుండడంతో దారులన్నీ దెబ్బతిని రాకపోకలకు వీల్లేని విధంగా మారాయి. అదే మార్గాల్లో భారీ వాహనాలు సైతం వెళ్తుండడంతో నిత్యం వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ప్రమాదాల బారిన పడుతున్నారు.అధిక మంది పాడి రైతులు ఉదయం సాయంత్రం రాకపోకలు చేస్తుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు నియోజకవర్గ సరిహద్దు గ్రామాల పరిస్థితి అధ్వానంగా మారింది. నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించకపోవడంతో ఎన్నో ఏళ్లుగా మట్టి దారిలో దర్శనమిస్తున్నాయి. నిత్యం గతుకుల రోడ్డులోని వాహనదారులు రాకపోకలు చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతి నిధులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లోని మట్టి దారులను బీటీ దారుల మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

# 22 ఏ కిందకు ఎకరాల భూమి

## అమ్మకోలేరు..వాడుకోలేరు

ఏలూరు,తెలంగాణ దిశ : కొందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసుల కు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు.మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

### 2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా

# రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్

**విజయవాడ,తెలంగాణ దిశ :** విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇక మీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందు బాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది.ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4-5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా




వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు.ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీంతో పాటు.. ప్రస్తుతం ఆర్‌ఈ కాలనీలో ఉన్న రైల్వే క్వార్టర్స్‌ను తొలగించి.. ఆ స్థలాన్ని కూడా అభివృద్ధికి వాడుకోనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. ఇక్కడ విమానాశ్రయంతో సమానమైన సౌకర్యాలు కల్పించనున్నారు.విజయవాడ స్టేషన్ 84 వేల చదరపు మీటర్లలో ఉంటుంది. ఆధునీకికరణలో భాగంగా రైల్లే స్టేషన్లో కొత్తగా 2, 3 ప్లాట్‌పారాలు రానున్నాయి. లిఫ్టుల సంఖ్య 20కి పెరగనుండగా.. ఎస్కలెటర్ల సంఖ్య 15కు పెరగనుంది. 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఇందుకు గాను సుమారు రూ.661.11 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఈ ఆధునికీకరణ ముఖ్య ఉద్దేశ్యం అంటున్నారు అధితకారులు. స్టేషన్‌ను మరింత విశాలంగా, ఆధునికంగా మార్చడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఆక్రమణలు తొలగించిన హైడ్రా



**రాజేంద్రనగర్,తెలంగాణ దిశ :** సర్కిల్ పరిధిలోని బద్వేల్, ఉప్పర్ పల్లి గ్రామాల్లోని జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లలో ఆక్రమణలకు గురైన 4 పార్కు స్థలాలకు హైడ్రా విముక్తి కల్పించింది. 19878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ పేరుతో హుడా అప్రూవల్ తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్ లో పార్కులు కబ్జాకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యా దులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జాలు జరిగినట్టు హైడ్రా నిర్ధారించింది. ఈ మేరకు కబ్జాలను తొలగించింది. ప్రహరీలు నిర్మించుకొని వేసిన షెడ్డులను , రూమ్ లను హైడ్రా తొలగించింది. 3 వేలు, వెయ్యి గజాలు, అయిదు వందల గజాల చొప్పున ఆక్రమించి నిర్మించిన షెడ్డులను నేలమట్టం చేసింది. ఆక్రమణల తొలగింపు తర్వాత వెను వెంటనే ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టింది.

# నిరుపేద మహిళకు చేయూత..

**కమ్మర్ పల్లి,తెలంగాణ దిశ :** మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ సంపంగి మాధురికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేసినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాధురి భర్త బాలరాజ్ మరణించడంతో ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబ భారాన్ని మోస్తుందని తెలిపారు. స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ఇలాంటి మహిళలకు ఇస్తే స్వయం ఉపాధి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించడంలో ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి తెడ్డు రమేష్, ఉపాధ్యక్షుడు సున్నం మోహన్, కార్యవర్గ సభ్యులు నోముల నరేందర్, చింత ప్రదీప్, సుంకరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.




# ముంచుకొస్తున్న మరో మహమ్మారి

టోక్యో, : కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటిం చారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈసంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యాప్తి సాధారణం కంటే ఐదు వారాల ముందుగానే వచ్చింది, ఇదిఆసియా అంతటా వైరస్

వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుంది.ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి. అధికారుల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం

ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం..

ప్రస్తుతానికి ఇది జరిగే అవకాశం లేదు. ఎందుకంటే ఇది సీజనల్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారి ఇది ప్రధానంగా ఊ3ఔ2 అనే జాతి వల్ల వస్తుంది, దీనిని అధ్యయనం చేశారు. అలాగే శాస్త్రవేత్తలు ఇది కచ్చితంగా ఒక హెచ్చరిక అని అంటున్నారు. అందువల్ల నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులే ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.. విజయ రమణారావు,ప్రణవ్



**హుజురాబాద్,తెలంగాణ దిశ :**కరీంనగర్ పట్టణంలోని ఆర్.అండ్.బీ గెస్ట్ హౌస్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మీడియా సమావేశాన్నీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హరీష్ రావు మాట్లాడేవాన్ని అబద్ధాలే అని,అబద్ధాల పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ పుట్టిందని,నీటి పారుదల శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు కి కూలడానికి,కుంగిపోవడానికి తేడా తెలుస్తలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.చెక్ డ్యాం కు అణువుకాని ప్రదేశాల్లో నిర్మించి వాటిని డబ్బుల కోసం కమీషన్ ల కోసం రైతులను ఇబ్బంది పెట్టారని అన్నారు.ఇదే బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాళేశ్వరం కుంగిపోతే కనీసం చూడ్డానికి కూడా పోనివ్వలేదని ఇప్పుడు స్వేచ్ఛగా కూలిన ప్రదేశానికి వెళ్లగలుగుతున్నారని అన్నారు.కాళేశ్వరం కూలిన తరువాత ఎందుకు మరమ్మతు పనులు కొనసాగించలేదని,మీ తప్పిదాలు ఎదుట వారి మీద రుద్దడం సహజమయ్యిందని అన్నారు.జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గుంపుల చెక్ డ్యాం ఇప్పుడే ఏం కూలలేదని గతంలో కూడా కూలిందనీ,వాటి మరమ్మతుల కోసం తక్షణం నిధులు కేటాయిస్తున్నామని అన్నారు.ఆనాడు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేరెళ్ల ఘటనలో 3వ డిగ్రీ ప్రయోగించి,3,4 నెలలు జైల్లో ఉంచారని అన్నారు.వారి హయంలో ఏ రోజు నాణ్యతతో పని చేయలేదని,అప్పటి ఇసుక క్వారీల్లో సంతోష్ రావు కి వాటా లేదా అని ప్రశ్నించారు.జూబ్లిహిల్స్ ఎన్నికల్లో విషపు ప్రచారం చేసిన అక్కడి ప్రజలు సోషల్ మీడియాలో గెలిచారు కానీ బీఆర్ఎస్ పార్టీ ప్రజల మనసులను గెలవలేకపోయారని అన్నారు.

## హక్కులను హరించే కార్మిక కోడ్‌లు




కార్మికులకు తీపికబురు' అంటూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన 4 కార్మిక కోడ్‌ల లోగుట్టు అంతా శ్రామిక వ్యతిరేకతనే నిండి ఉన్నది. కాలం చెల్లిన పాత చట్టాలు మారుతున్న పారిశ్రామిక విధానాలకు, కొత్తతరహా ఉద్యోగులకు వర్తించేలా లేవని చెప్తూ కేంద్రం వీటిని ప్రవేశపెట్టింది. అయితే, ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులు, ప్రయోజనాలను తొలగించి ఈ కోడ్‌లను పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా రూపొందించడం జరిగింది. పారిశ్రామిక వర్గాలు సంతోషంగా స్వాగతిస్తుండగా కార్మిక సంఘాలు వ్యతిరేకించడంలోనే వీటి అసలు రంగు బయటపడుతున్నది. మన దేశంలో కార్మిక అంశం కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాకు చెందినది. స్థానిక అవసరాలు, శ్రామిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు సొంత కార్మిక చట్టాలు రూపొందించుకుంటాయి. ప్రభుత్వం, కార్మికసంఘాలు, యాజమాన్యం కలిసి చర్చించి త్రైపాక్షిక ఒప్పందం ద్వారానే చట్టం ఆకారాన్ని పొందుతుంది.

దేశంలో కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం 1942లో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటుచేసింది. లేబర్ పార్లమెంట్ ఆఫ్ ఇండియాగా పిలువబడే ఐఎల్‌సీ ప్రమేయాన్ని కూడా ఈ విషయంలో కేంద్రం ఖాతరు చేయలేదు. జూలైలో ఏర్పాటుచేసిన ఐఎల్‌సీ సమావేశంలో ప్రధాన కార్మిక సంఘాలు ఈ కొత్త కోడ్‌లపై తమ వ్యతిరేకతను తెలియజేశాయి. అదేదీ పట్టించుకోకుండా, రాష్ట్రాలను కూడా సంప్రదించకుండా కేంద్రం వీటి అమలు తేదీ ప్రకటించింది. వెంటనే వీటిపై డ్రాఫ్ట్ పాలసీ సిద్ధం చేసుకొమ్మని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీచేసింది.

సెప్టెంబర్ 2020 నాటికే సిద్ధంగా ఉన్న ఈ కోడ్‌లను అదను చూసుకొని బీహార్ ఎన్నికల్లో విజయం ఊపులో బీజేపీ ప్రభుత్వం అమలుకు సిద్ధపడింది. వీటికి వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తిపర భద్రతా-ఆరోగ్యం - పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్ అని పేర్లు పెట్టారు. ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో ఇవి పనిచేస్తాయి. 4 వేతన చట్టాలు, 9 సామాజిక భద్రతా చట్టాలు, 9 వృత్తిపర భద్రతా, ఆరోగ్యం, పని చోట వసతుల చట్టాలు, 3 పారిశ్రామిక సంబంధాల చట్టాలు కలిపి 4కోడ్‌లుగా మార్చారు. అయితే, పాత చట్టాల స్థానంలో వచ్చిన కొత్త కోడ్‌లు ఏ విధంగా కార్మిక ప్రయోజనాలను కాలరాస్తాయో తెలుపుతూ కార్మిక సంఘాల నేతలు, విషయ నిపుణులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. వీటిని కార్మిక వ్యతిరేక, యాజమాన్యాల అనుకూల చట్టాలుగా వారు పేర్కొంటున్నారు. ఉద్యోగులను విధుల్లోంచి తొలగించడానికి అనుకూలంగా, యాజమా న్యాలతో చర్చలకు, సమ్మెలకు ఇవి ఆటంకంగా ఉన్నాయి. యజ మానిబానిస సంబంధాలను తిరిగి తెస్తున్నాయని, పారిశ్రామిక రక్షణను తొలగిస్తూ సంఘాల ఏర్పాటు, సామూహిక ఆందోళనలను అడ్డుకుంటాయని, ఎంతో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు నిరుపయోగమవుతాయని అంటున్నారు. వీటి అసలు ఉద్దేశం సంస్కరణ కాదు. ఉన్న హక్కులను, రక్షణను కార్పొరేట్ సంస్థలకు దాసోహం చేయడమే. ఏకపక్షంగా, అప్రజాస్వామ్యంగా ఉన్న ఈ క్రూరమైన చట్టాలను అమలుచేయవద్దని వారు కోరుతున్నారు. న దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని, పని ప్రాంతాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించాలని కార్మిక సంఘాలు ఇప్పటికే నిర్ణయించాయి.

కేంద్రం తెచ్చిన ఈ కోడ్‌లు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే ఆచరణలోకి వచ్చాయి. ఉద్యోగ తొలగింపు సమయంలో చెల్లించే సొమ్ము విషయంలో 100 బదులు 300 ఉద్యోగులున్న పరిశ్రమలకు కూడా ఉపశమనం లభిస్తున్నది. కొన్ని రాష్ట్రాల్లో మహిళలను రాత్రి వేళ పనికి అనుమతించాలని కంపెనీలు ఒత్తిడి తెస్తున్నాయి. ఓవర్ టైమ్ లిమిట్‌ను 50 గంటల నుంచి 125 గంటలకు పెంచారు. విశాలమైన ఫెడరల్ వ్యవస్థలో ఇలాంటి ఏకరూప కార్మిక చట్టాలు ఉపయోగపడవు. స్థానిక అవసరాలు, కార్మికుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు చట్టాలను ఏర్పాటుచేసుకుంటాయి. పాత్రికేయుల వేతన సంబంధ ప్రత్యేక చట్టం వేతన కోడ్‌లో లుప్తమైందని జర్నలిస్టులు ఆందోళన చెందుతున్నారు. ఇంకా ఎవరెవరి చట్టాలు ఈ సుడిగుండాల్లో ఎలా చిక్కుపడ్డాయో బయటపడాల్సి ఉన్నది. సెప్టెంబర్ 2020లో మోదీ ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ చట్టాలను రైతులు తీవ్రంగా వ్యతిరేకించడం వల్ల 2021 నవంబర్‌లో వాటిని రద్దు చేస్తున్నట్టు ప్రకటిస్తూ మోదీ జాతికి క్షమాపణ చెప్పారు. ఇప్పుడు ఈ ఉత్పాతం కార్మికులపై పడింది. వారు ఏ స్థాయిలో తమ నిరసనను ప్రదర్శించి హక్కులు కాపాడుకుంటారో చూడాలి.

## పెన్షన్ కోసం మూడేళ్లుగా చనిపోయిన తల్లిలా వేషం వేసిన కొడుకు



న్యూఢిల్లీ: చనిపోయిన తల్లి పింఛను కోసం ఆమె అవతారం ఎత్తిన ఓ మోసగాడిని ఇటలీ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. కొన్నేళ్లుగా తల్లి మారువేషంలో దాదాపు రూ. 80 లక్షలను అక్రమంగా ఆ వ్యక్తి ప్రభుత్వం నుంచి కొల్లగొట్టినట్లు బయటపడింది. హారర్ చిత్రాన్ని తలపించే ఈ వ్యవహారం అందరినీ నివ్వెరపోయేలా చేస్తున్నది. ఇటలీలోని బోర్గో వర్జిలియోలో నివసించే ఓ 56 ఏళ్ల మంటోవా గతంలో నర్సుగా పనిచేసేవాడు. స్థానిక రిజిస్ట్రీ కార్యాలయంలో తన తల్లి గ్రాజియెల్లా గుర్తింపు కార్డును రెన్యువల్ చేసేందుకు వెళ్లిన ప్రతిసారీ తన తల్లిలా కనిపించేందుకు తలకు విగ్గు, పెదవులకు లిప్‌స్టిక్, ముఖానికి మేకప్, 1970 దశకంలో ఉపయోగించే బ్లౌజు, పొడుగు స్కర్టు, నెయిల్ పాలిష్, పాతకాలం నాటి చెవిరింగులు ధరించేవాడు. మూడేళ్ల క్రితం ఆ వ్యక్తి తల్లి డాల్ ఓగ్లియో మరణించగా ఆ విషయాన్ని వెల్లడించకుండా ప్రతినెలా ఆమె పింఛనును వసూలు చేసుకునేవాడు. అలా రూ.80 లక్షలు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. తన తల్లి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించకుండా.. మమ్మీలా మార్చి ఇంట్లో భద్రపర్చాడు. అయితే పింఛను కోసం వచ్చిన వృద్ధురాలి రూపంలో ఏదో తేడా ఉన్నట్లు ముందుగా రిజిస్ట్రీ ఉద్యోగి గుర్తించాడు. ఆమె మెడ బలంగా ఉంది. ముఖంలో మడతలు వింతగా ఉన్నాయి. చేతులపైన చర్మం వృద్ధురాలి చర్మంలా లేదు. గొంతులో కొంత ఆడతనం ఉన్నప్పటికీ అప్పుడప్పుడు మగగొంతు వినిపించేది అని రిజిస్ట్రీ ఉద్యోగి చెప్పినట్లు బోర్గో వర్జిలియో మేయర్ ఫ్రాన్సెస్కో తెలిపారు. పింఛను ఫారాలు నింపాలని పిలిపించి తన తల్లి వేషంలో వచ్చిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. తన నేరాన్ని అతను అంగీకరించినట్లు ఆయన తెలిపారు.

## ఖైరతాబాద్ కసరత్తు...

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఈసారి మునుపటి లెక్క కాదు. కంటోన్మెంట్ చేజారింది..జూబ్లీహిల్స్ మిస్ అయ్యింది. ఆ రెండు సిట్టింగ్ సీట్లలో సెంటిమెంట్ వర్కవుట్ కాలేదు. ఖైరతాబాద్ బై ఎలక్షన్ వస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాల్సిందేనని పట్టుదలతో ఉంది బీఆర్ఎస్. ఇక చేజారిన జూబ్లీహిల్స్ పక్కనే ఉన్న ఖైరతాబాద్‌కు కూడా ఉప ఎన్నిక ఖాయమన్న ప్రచారం ఊపందుకుంది. పార్టీ ఫిరాయింపుల ఎపిసోడ్‌లో ఖైరతారాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు తప్పదన్న చర్చ జరుగుతోంది. దానంపై వేటు పడటమో లేక అంతకంటే ముందే ఆయన రిజైన్ చేయడమో ఏదో ఒకటి పక్కా అని టాక్ వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో తీవ్ర నిరాశలో ఉన్న బీఆర్ఎస్..కచ్చితంగా ఖైరతాబాద్‌లో గెలిచి తీరాలన్న కసితో ఉంది. అందుకోసం ఇప్పటి నుంచే కసరత్తు స్పీడప్ చేసింది. బలమైన అభ్యర్థి కోసం గులాబీ పార్టీ వేట మొదలుపెట్టింది. అధికార కాంగ్రెస్ నుంచి మళ్లీ దానం నాగేందర్ పోటీ చేస్తే ఒకలా..లేదంటే మరోలా రెండు ప్లాన్స్ రెడీ చేస్తోంది గులాబీదళం. దివంగత నేత పీజేఆర్‌కు ఖైరతాబాద్ లో అభిమానులు ఉండటంతో..ఆయన తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ ను రంగంలోకి దించాలని అనుకుంటోందట బీఆర్ఎస్.ఒకసారి ఖైరతాబాద్ నుంచి, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జూబ్లీహిల్స్ నుంచి మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన విష్ణు..2023లో టికెట్ దక్కకపోవడంతో కారెక్కారు. మొన్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విష్ణు టికెట్ ఆశించినా.. మాగంటి గోపీనాథ్ భార్య సునీతనే పోటీలో పెట్టారు గులాబీ బాస్ కేసీఆర్. కాబట్టి ఇప్పుడు ఖైరతాబాద్ ఉపఎన్నిక వస్తే విష్ణును పోటీ చేయిస్తే..పీజేఆర్ తనయుడిగా ఇప్పటికే ఆయనకున్న ఫాలోయింగ్‌తో ఖైరతాబాద్ లో దానం నాగేందర్‌కు గట్టి పోటీ ఇస్తాడని నమ్ముతోంది గులాబీ పార్టీ.ఇదే సమయంలో బీఆర్ఎస్ లో ఖైరతాబాద్ టికెట్ ను పలువురు ఆశిస్తున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిన మన్నె గోవర్ధన్ రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారట. ఒకవేళ తనకు టికెట్ ఇవ్వకపోతే తన భార్య మన్నె కవితకు ఛాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారు. ప్రస్తుతం ఖైరతాబాద్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ గా ఉన్నారు మన్నె కవిత. 2018, 2023 రెండుసార్లు బీఆర్ఎస్ దానం నాగేందర్‌కు టికెట్ ఇస్తే సీటు త్యాగం చేసి సహకరించాన ని..ఈసారి తనకు, లేకపోతే తన భార్య మన్నె కవితకు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట మన్నె గోవర్ధన్‌రెడ్డి.మరోవైపు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కూడా గతంలో ఎరు కూడా బీఆర్ఎస్ పరిశీలిస్తోంది. వీరితో పాటు మరికొందరు నేతలు ఖైరతాబాద్ బీఆర్ఎస్ టికెట్ రేసులో ఉన్నారని..పార్టీ ముందు తమ ప్రతిపాదన పెట్టారని అంటున్నారు. దీంతో ఖైరతాబాద్ నుంచి ఎవరిని బరిలోకి దింపాలని బీఆర్ఎస్ ఆలోచనలో పడింది. జూబ్లీహిల్స్ మాదిరి కాకుండా ఈసారి ఖైరతాబాద్ లో కచ్చితంగా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉన్న గులాబీ పార్టీ..బలమైన అభ్యర్థి కోసం వడపోస్తోందట.

## ఏపీలో మ్యాజిక్ డ్రెయిన్స్

**ఏలూరు,తెలంగాణ దిశ :** పల్లెల్లో మురుగునీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించేం దుకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 106 గ్రామ పంచాయతీలలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. తొలివిడతగా 59 కిలోమీటర్ల మేరకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం జరగనుంది. తక్కువ ఖర్చు, దుర్వాసన లేకపోవటం, మెరుగైన నిర్వహణ వంటి కారణాలతో ప్రభుత్వం సిమెంట్ డ్రెయిన్ల బదులుగా మ్యాజిక్ డ్రెయిన్ల వైపు మొగ్గ చూపుతోంది. ఏపీలో ఇప్పటికే కొన్నిచోట్ల వీటి నిర్మాణం జరిగింది. అక్కడ మంచి ఫలితాలు వస్తూ ఉండటంతో మరికొన్ని చోట్ల నిర్మించనున్నారు.పల్లెలలో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్ర వాతావరణం ఏర్పాటు చేసే దిశగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా రాష్ట్రంలోని 106 గ్రామ పంచాయతీలల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనుంది. గ్రామీణా భివృద్ధి శాక చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ గోపీచంద్ ఈ విషయాన్ని వెల్లడించారు. 106 గ్రామపంచాయతీల పరిధిలో 59 కిలోమీటర్ల మేరకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామాలలో మురుగునీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అందులో భాగంగానే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనుంది. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేశారు. ఇవి సత్ఫలితాలు ఇస్తూ ఉండటంతో 106 గ్రామపంచాయతీలలో వీటిని నిర్మించాలని భావిస్తున్నారు. తొలి విడతగా 59 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. మూడు నెలల తర్వాత మ్యాజిక్ డ్రెయిన్లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి సమస్యలకు.. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. అలాగే దుర్వాసన, దోమలు, కాలుష్యం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చని భావిస్తున్నా రు. ఇక ఆర్థికంగానూ ఇది మంచి పరిష్కారం కానుంది. ఒక కిలోమీటర్ మేరకు సిమెంట్ డ్రెయిన్ నిర్మించాలనే సుమారుగా రూ. 50 లక్షలు ఖర్చు అయితే.. ఈ మ్యాజిక్ డ్రెయిన్లు అయితే రూ.7.5 లక్షలకే పూర్తవుతుందని అధికారులు చెప్తున్నారు. అలాగే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి తక్కువ స్థలం సరిపోతుంది. మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వచ్చే అవకాశం ఉండదు.మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం కోసం తొలుత 2 అడుగుల లోతు, అరమీటర్ వెడల్పు ఉండేలా ఓ కాలువను తవ్వుతారు. అందులో తొలుత అడుగు మేర కొండరాయితో నింపుతారు. దానిపైపొరలో గులకరాళ్లు 8అంగుళాల మేర నింపుతారు. దాని మీద కంకర రాళ్లు 4 అంగుళాల మేరప రుస్తారు. చివరిగా గండ్ర ఇసుక పోస్తారు. ఇలా మూడు పొరలతో ఈ మ్యాజిక్ డ్రెయిన్ నిర్మిస్తారు. డ్రెయిన్ మధ్యలో 50 మీటర్లకు ఓసారి ఇంకుడు గుంత ఏర్పాటు చేస్తారు. దీంతో మురుగునీరు నేలలోకి ఇంకుతుంది, అలాగే భూగర్భ జల స్థాయిలను మెరుగుప రుస్తుంది. వీటితో పాటుగా భారీ వర్షాల సమయంలో నీరు నిలిచిపోకుండా ఉంటుందని అధికారులు చెప్తున్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

మంచిర్యాల: రాసబత్తుల ప్రసాద్ అనే వ్యక్తిని తేదీ 21 నాడు సాయంత్రం పూట 108 అంబులెన్స్ ద్వారా మంద మర్రి నుండి మంచిర్యాలలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ తర్వాత ఆ వ్యక్తికి సంబంధించిన వారు ఎవరు కూడా ఆస్పత్రికి వెళ్లలేదు. తన అనారోగ్యానికి చికిత్స పొందుతూ ఈరోజు మంచిర్యా లలోని ప్రభుత్వాసుపత్రిలో మరణించాడు. ఈ వ్యక్తి గురించి సమాచారం తెలిసినవారు, మందమర్రి పోలీసులకు సమాచారం అందించగలరు. ఎస్ఐ మందమర్రి 8712656570 ప్రస్తుతం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహం ఉంది.

## స్కిన్ క్రీమ్ రూపంలో ఇన్సులిన్!

**ఎలుకలు, పందులపై ప్రయోగం విజయవంతం**

**ఐదు నుంచి పదేండ్లలో మధుమేహ రోగులకు అందుబాటులోకి**



న్యూఢిల్లీ: మధుమేహ రోగులు కొందరు రోజుకు మూడుసార్లు కూడా ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవాల్సి వస్తుంది. వీరి బాధకు శాస్త్రవేత్తలు గొప్ప ఉపశమనాన్ని కనుగొన్నామని చెప్తున్నారు. ఇన్సులిన్‌ను శరీరానికి రాసుకొనే స్కిన్ క్రీమ్ రూపంలో రూపొందించామని అంటున్నారు. ఈ నూతన ఆవిష్కరణకు సంబంధించిన వివరాలు 'నేచర్' పత్రికలో ఇటీవల ప్రచురితమయ్యాయి. ఈ పాలిమర్ ఇన్సులిన్ చర్మం ద్వారా రక్త ప్రవాహంలోకి దూసుకెళ్లగలదని అంటున్నారు. పరిశోధన సందర్భంగా ఎలుకలు, పందులపై ఈ స్కిన్‌క్రీమ్‌ను ప్రయోగించినప్పుడు.. వాటి శరీరంలో చక్కెర స్థాయి తగ్గిపోయిందని తెలిపారు. ఇంజెక్షన్లు చేసే పనిని ఈ స్కిన్‌క్రీమ్ విజయవంతంగా పూర్తి చేసిందని, పైగా వాటి చర్మానికి దురద వంటి సమస్యలు రాలేదని పేర్కొన్నారు. ఎంతో సురక్షితమైన ఈ స్కిన్‌క్రీమ్‌తో శరీరంలో చక్కెర స్థాయిని తగ్గించవచ్చని వివరించారు. క్లినికల్ ట్రయల్స్ గనుక త్వరగా ప్రారంభమై.. ప్రయోగాలు స్థిరంగా ముందుకు సాగితే.. ఐదు నుంచి పదేండ్ల వ్యవధిలో ఈ స్కిన్ క్రీమ్ ఔషధ దుకాణాల్లో అందుబాటులోకి వస్తుందని వివరించారు.

## 20 నెలల క్రితమే ముగిసిన కాలపరిమితి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** 2024 ఫిబ్రవరి ఒకటితో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. రాజ్యాంగంలోని 243(3) (ఏ) ఆర్టికల్ ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను ఐదేళ్ల పదవీ కాలం ముగిసేలోపే నిర్వహించాల్సి ఉంటుంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 14(2) ప్రకారం.. పంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియడానికి మూడు నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నది. పాలకవర్గాల గడువు పూర్తి కావడంతో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘంగతేడాది డిసెంబర్ 14న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. కానీ, ఆచరణలో మాత్రం ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. బీసీ రిజర్వేషన్లు, తదితర అంశాలను సాకుగా చూపి.. పంచాయతీ ఎన్నికల నిర్వహణను ఆలస్యం చేస్తూ వచ్చింది. అయితే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యం కాదని భావించి, తాజాగా పంచాయతీ ఎన్నిలకు పచ్చజెండా ఊపడంతో దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి.

# సూక్ష్మ రుణాలు-నిలువు దోపిడీ..

భర్త చేసిన అప్పు చెల్లించనందుకు కుప్పంలో 'శిరీష' అనే మహిళను నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లి చెట్టుకు కట్టేసి చిత్రహింసలు పెట్టారు. నన్ను క్షమించు నేను భరించలేక పోతున్నా అంటూ అప్పుల వారి వేధింపులకు ఉరివేసుకుని 'కృష్ణ ప్రియ' చనిపోయింది. ఆమె తాడేపల్లిలోని నులకపేటలో ఓ పూజారి భార్య. కాల్‌మనీ కాటుకు బలయ్యింది. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు భరించలేక రోజూ ఎక్కడో చోట మధ్యతరగతి కుటుంబాల వారు, యువకులు, కౌలు రైతులు, చిరు వ్యాపారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అనేక కేసులు నమోదు కూడా కావడం లేదు. ఈ నేపథ్యంలో ఐద్వా జులై 29న విజయ వాడలో మైక్రో సంస్థల ద్వారా, పొదుపు గ్రూపుల నుండి ఇబ్బందులు ఎదుర్కుంటున్న బాధితుల బహిరంగ విచారణ నిర్వహిం చింది. దీనికి ముందు రాష్ట్రంలో మైక్రో ఫైనాన్స్ తీసుకున్న వారిపై సర్వే నిర్వహించింది.

సర్వే వివరాలు: 9 జిల్లాల నుండి ఈ సర్వే జరిగింది. ఇందులో 77 కుటుంబాలకు పురుషులు యజమానులు కాగా, 50 కుటుంబాలు స్త్రీల యాజమాన్యంలో (38 శాతం) ఉన్నాయి. కుటుంబ నిర్వహణలో స్త్రీల బాధ్యత పెరగడం గమనించవచ్చు. కోవిడ్ ముందు 54 మంది (41 శాతం) మహిళలు పనిలో ఉండగా కోవిడ్ తదనంతరం 76 (61 శాతం) మంది పనులు చేస్తున్నారు. పనులకు వెళ్ళాల్సిన ఆవశ్యకత పెరిగింది. కానీ వారికి తగినంత పని లేదు. ఇందులో నెలకు రూ. 10000 కంటే తక్కువగా ఆదాయం వస్తున్న కుటుంబాలు 101. 9 మంది అంటే 7 శాతం కుటుంబాలలో ప్రత్యేక ప్రతిభావంతులు ఉన్నారు. కేవలం 4 కుటుంబాలకు మాత్రమే భూమి ఉంది. 75 కుటుంబాలకు (57 శాతం) మాత్రమే సొంత ఇల్లు వుంది. పట్టణ ప్రాంత కుటుంబాలకు చెందిన 80 మందిలో 46 మంది జాబ్ కార్డు కోరుతున్నారు. 67 మందికి మైక్రో సంస్థలే ప్రధాన ఆర్థిక వనరు. 57 మంది పొదుపు గ్రూపుల కారణంగా జాతీయ బ్యాంకులలో రుణాలు ఎక్కువగా తీసుకోగలిగారు. అయినా వీరు కూడా అవసరం మేరకు, జాతీయ బ్యాంకుల నిబంధనల కారణంగా (హామీ లేకుండా) రుణాలు పొందలేక వడ్డీ వ్యాపారులను, మైక్రో సంస్థలను ఆశ్రయిస్తున్నారు.

ఇందులో 47 మంది లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకోగా 18 మంది రూ. 2,50,000 లోపు, 35 మంది రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. ఇందులో 56 శాతం మందికి ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో తెలియదు.

ఏ అవసరాల నిమిత్తం ఈ రుణాలు : 37 మంది పిల్లల చదువుల కోసం, 25 మంది ఇంటి నిర్మాణం, మరమ్మతుల కోసం, 23 మంది గత అప్పుల చెల్లింపుల కోసం, 15 మంది వైద్యం కోసం అప్పులు చేశారు. మరొక షార్ట్ సర్వే ద్వారా 78 మంది అప్పుల వివరాలు కూడా సేకరించడం జరిగింది. ఇందులో 68 మంది డ్వాక్రా సభ్యులుగా ఉన్నారు. వీరిలో కుటుంబ ఖర్చుల నిమిత్తం 36, మంది ఇంటి నిర్మాణం కోసం 32, వైద్యం కోసం 21, పిల్లల చదువుల నిమిత్తం 19, వస్తువుల కొనుగోలు కోసం 5, కుటుంబ వేడుకలు కోసం ఇద్దరు అప్పులు చేశారు. ఒకటికి మించిన అవసరాల కోసం అప్పు చేసిన వారు కూడా ఉన్నారు. మైక్రో రుణాల చట్టం ప్రకారం ఏ విధమైన హామీ తీసుకోకూడదు. కానీ 73 మంది మహిళలు ఇంటి స్థలం (అసైన్డ్ కూడా), ఇల్లు, బంగారం ఇతర విలువైన వస్తువులు వాటితో పాటు రేషన్ కార్డు, ఆధార్, ఓటరు కార్డు వంటివి హామీగా ఇచ్చారు. ఆ తర్వాతే రుణాలు ఇచ్చారు. చట్ట ప్రకారం వారికి వచ్చే ఆదాయంలో సగం వరకు మాత్రమే అప్పు ఇవ్వాలి. వారు చెల్లించవలసిన వడ్డీ కూడా నెల ఆదాయంలో సగం మాత్రమే ఉండాలి. కానీ ఏ నిబంధనా పాటించడం లేదు. 2024 సెప్టెంబర్‌లో నాబార్డ్ ప్రకటించిన గ్రామీణ సర్వే నివేదిక ప్రకారం 40 శాతం ప్రజలకు రుణ భారం పెరిగింది. పొదుపు రేటు 2022లో 7 శాతం ఉండగా 2024 నాటికి 5 శాతానికి తగ్గింది.

2023 ఫిబ్రవరిలో ఎస్.కె.ఎస్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎ.పి కేసులో హైకోర్టు తీర్పు ఇస్తూ ఆర్బీఐ దగ్గర నమోదైన సంస్థలు ఏపీ చట్టం పరిధిలోకి రావని తీర్పు ఇచ్చింది. దీంతో తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడిగా 2010 మాదిరిగా అప్పులు, వడ్డీల వేధింపులు పెరిగాయి. ఇది ప్రజలను పీడిస్తున్న ముఖ్యమైన ఆర్థిక, సామాజిక సమస్యగా మారింది.

సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ గ్రామం నుంచి వచ్చిన ఒక మహిళ మాట్లాడుతూ ట్రాక్టర్ రుణం తీసుకున్న తమ కుటుంబం అనారోగ్యానికి గురై ఏ రకంగా దిక్కు లేని స్థితికి నెట్టబడిందో తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో 40 మంది చదవలేని వారు. విద్య లేని కారణంగా వారు రకరకాలుగా మోసపోతున్నారు. సరళీకరణ విధానాలు ఈ అప్పులు పెరగడానికి ప్రధాన కారణంగా సర్వేలో వెల్లడైంది. ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఖర్చవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చేది రూ. 2 లక్షలకు మించదు. 37 మంది మహిళలు పిల్లల చదువుల కోసం రుణాలు తీసుకున్నారు. ఉచిత విద్య, నాణ్యమైన విద్య కనుమరుగయ్యాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదు. ఇంటర్ విద్య నుండి ప్రభుత్వ కాలేజీలు అందుబాటులో లేవు. 15 మంది వైద్యం కోసం రుణాలు తీసుకున్నారు. వైద్య ఖర్చులు పెరగడం వల్ల అప్పులు చేయవలసిన స్థితికి నెట్టబడుతున్నారు. ధరల పెరుగుదల, ఉపాధి లేకపోవడం కారణంగా



కుటుంబంలో రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు చేయవలసి వస్తున్నది. కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వ విధానాలే ప్రజల అప్పులకు కారణమని ఈ సర్వే వివరాలు చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాయి. ఇది తీవ్రమైన సామాజిక, ఆర్థిక అభద్రతకు కారణమవుతున్నది.

అయితే అప్పులు తీర్చలేక జరుగుతున్న ఆత్మహత్యలను వ్యక్తిగతమైనవిగా చూస్తున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అప్పులు చేయడం సహజమైన విషయమే అన్నట్లు ప్రచారం చేస్తున్నది. నేటి భారత సమాజం శ్రమ దోపిడితో పాటుగా వడ్డీల రూపంలో కూడా పేదల మూలుగలు పీల్చుతున్నది. అవసరం ప్రజలదన్నట్లు చిత్రీకరిస్తున్నది. అప్పు అవసరంగా మారింది. అప్పు ఇచ్చేవారు చట్టానికి వ్యతిరేకంగా అదనపు వడ్డీలు వసూలు చేయడాన్ని, వేధించడాన్ని, అప్పుల ఊబిలోకి దించడాన్ని కూడా సహజంగా చూసేలా తయారైంది.


పైగా ప్రజలను జాయింట్ గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒకరు అప్పు చెల్లించ లేని స్థితి వస్తే ఇరుగు పొరుగు వారి చేతనే ఒత్తిడి చేయిస్తారు. అప్పుల పాలవుతున్న కుటుంబాలకు ఏ రకమైన మద్దతు లేని స్థితికి నెట్టబడుతున్నారు. ఎవరు మాత్రం ఏం చేస్తారు అప్పు చేశాను కాబట్టి ఏదో ఒక విధంగా అప్పు తీర్చాల్సిందే అన్నంతగా లోబడిపోయే పరిస్థితులు సమాజంలో పెరిగాయి. దోపిడీని వ్యతిరేకించి ప్రజల పట్ల సానుభూతితో ఉండే వారు కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ మాయాజాలంలో పడిపోతారు. ఆ మాత్రం అప్పు ఇస్తున్నారంటూ దోపిడీదారుల పక్షం అవుతారు. ఇక పోలీసు, ప్రభుత్వ అధికారులు కూడా వారి పక్షమే. వడ్డీ వ్యాపార నిరోధ చట్టాలు నిర్వీర్యమవుతాయి. కోర్టులు కూడా వ్యాపారుల వైపే!

చావులు తప్ప మార్గం లేదా : మైక్రోఫైనాన్స్ బాధితుల ఆత్మహత్యలు పెరగడంతో 2011లో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మైక్రో ఫైనాన్స్ చట్టం చేయాల్సి వచ్చింది. దాంతో అదనపు వడ్డీల దోపిడీ నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందారు. ఇటీవల తమిళనాడులో ప్రజాసంఘాల, ఐద్వా తదితర సంఘాల ఆందోళన తదనంతరం 2025 ఏప్రిల్‌లో మైక్రోఫైనాన్స్ చట్టం చేశారు. వ్యక్తులుగా ఈ సమస్య పరిష్కారం చేసుకోవడం సాధ్యం కాదు. సామూహికంగా కదలాలి. ప్రజల కోసం పని చేసే అన్ని సంస్థలు వడ్డీ దోపిడీని అరికట్టేందుకు కదలాలి. బతకడం కోసం అప్పులు చేయాల్సి వస్తున్న ప్రభుత్వ విధానాలను నిలదీయాలి.

ఈ నేపథ్యంలో ఐద్వా రాష్ట్ర కమిటీ బాధిత మహిళలతో నిర్వహించిన ప్రజా విచారణ ఓ చిరు ప్రయత్నం. ఈ విచారణ ప్రభుత్వ బాధ్యతను ఎత్తిచూపింది. రుణ సంస్థల నియంత్రణ కీలకమని ఏకోన్ముఖంగా తీర్పు ప్రకటించారు.

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ..
## 88.73 వద్ద దేశీయ కరెన్సీ

ముంబై: ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్ ముందు భారతీయ కరెన్సీ రూపాయి వెలవెలబోతున్నది. పడుతూలేస్తూ సాగుతున్న రూపీ విలువ.. మంగళవారం ట్రేడింగ్‌లో మరో ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 45 పైసలు నష్టపోయిన రూపాయి.. డాలర్‌తో పోల్చితే మునుపెన్నడూ లేనివిధంగా 88.73 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 88.82 స్థాయికి క్షీణించింది. అయితే తిరిగి కోలుకోవడంతో నష్టాల తీవ్రత తగ్గినైట్టెంది. ఓవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచడంతో భారతీయ ఐటీ సేవల ఎగుమతులకు గట్టి దెబ్బే తగిలింది. మరోవైపు నిరంతరాయంగా దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ ఫండ్స్ తరలిపోతుండగా.. ఇంకోవైపు స్టాక్ మార్కెట్లు వరుస నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో రూపాయి జీవనకాల కనిష్ఠ స్థాయిలకు బలహీనపడింది. ఈ పరిణామాలన్నింటిపై ఇప్పుడు మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పెరిగిన హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుముతో మునుపటిలాగా భారతీయులు అమెరికాకు వెళ్లే వీలుండదని, ఇదే జరిగితే దేశంలోకి రెమిటెన్సులు తగ్గి డాలర్ల రాక పడిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. డాలర్‌కు డిమాండ్ అంతకంతకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. ఐటీ ఎగుమతుల పతనం, రెమిటెన్స్‌లకు బ్రేక్ వంటివి భారతీయ ఫారెక్స్ నిల్వలను ప్రభావితం చేస్తాయని, దీనికి రూపాయి నష్టాలు తోడైతే మరింత వేగంగా డాలర్లు కరిగిపోవచ్చని విశ్లేషిస్తున్నారు. సోమవారం కూడా డాలర్‌తో చూస్తే రూపాయి విలువ 12 పైసలు తగ్గిన సంగతి విదితమే. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూపాయి విలువ రూ. 3కుపైగా నష్టపోవడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ 31న డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 85.64 వద్ద ముగిసింది. ఇప్పుడు 88.73 వద్ద ఉండగా.. గడిచిన దాదాపు ఈ 9 నెలల్లో 3.09 పైసలు పడిపోయినైట్టెంది. ఈ క్రమంలో ప్రస్తుత పరిస్థితులు రాబోయే 3 నెలల్లో రూపాయి విలువను ఇంకా దిగజార్చగలవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలాఉంటే రూపాయి విలువ తగ్గినకొద్దీ దేశంలోకి జరిగే దిగుమతులు భారమైపోగలవు. ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీస్తే.. ధరల అదుపునకు ఆర్బీఐ వడ్డీరేట్లను మళ్లీ పెంచుతూపోవచ్చు. చివరకు దేశ ఆర్థిక వృద్ధే కుంటుపడే ప్రమాదం ఉందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. అమెరికా వీసా ఫీజు పెంపు.. భారతీయ మార్కెట్ సెంటిమెంట్లను దెబ్బతీసింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలకూ దారితీసింది. దీంతో రూపాయి మున్ముందు సెషన్లలో ఇంకా బలహీనపడవచ్చని అనుకుంటు న్నాం. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో తగ్గుతున్న ముడి చమురు ధరలతో రూపాయికి కొంత బలం చేకూరే వీలుందని అంచనా. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం కూడా రూపాయి విలువను పెంచగలదు.



## ఏడాదిగా పసిడి నాన్ స్టాప్ ర్యాలీ

### - ఐదేళ్లలో రెట్టింపునకు పైగా పెరుగుదల
### -రూ.2 లక్షలకు చేరుతుందని అంచనా

ఆభరణ ప్రియులకే కాదు, ఇన్వెస్టర్లు, చివరికి సెంట్రల్ బ్యాంకులకు సైతం పసిడిపై మక్కువ పెరిగింది. ఫలితంగా ఇటీవలి కాలంలో బంగారం ధరలు ఆకాశమే హద్దు అన్న రీతిలో ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ముఖ్యంగా 2025లోనే పసిడి ధర 50 శాతం, వెండి ధర 55 శాతం చొప్పున పెరిగాయి. బంగారం ధర గత డిసెంబర్ చివరికి ఉన్న రూ. 78,950 నుంచి చూస్తే 10 గ్రాములపై నికరంగా రూ. 39,950 ర్యాలీ చేసింది. వెండి సైతం కిలోకి నికరంగా రూ. 49,900 మేర ఈ ఏడాది పెరిగింది. ఈక్విటీ, డెట్.. ఇలా ఏ ఇతర సాధనంతో పోల్చి చూసినా గడిచిన ఏడాది కాలంలో బంగారం, వెండి ముందు వెలవెలబోయాయి. గత ఐదేళ్లలో ఎంసీఎక్స్ మార్కెట్లో 24క్యారట్ బంగారం 112 శాతం ర్యాలీ చేసింది. 2020 సెప్టెంబర్ 19న రూ. 51,169 వద్ద ఉంటే, ఇప్పుడు రూ. 1,09,388కి చేరుకుంది. ఈ ర్యాలీ చూసి మరింత మంది ఇన్వెస్టర్లు బంగారం, వెండిలో పెట్టుబడులకు ముందుకు వస్తుండడం, సెంట్రల్ బ్యాంకులు సైతం డాలర్ స్థానంలో బంగారానికి వెయిటేజీ పెంచడం ధరలకు మరింత ఆజ్యం పోస్తోంది. గత ఏడాది కాలంలో డాలర్‌తో రూపాయి విలువ 83.48 నుంచి 88.73కు (6 శాతానికి పైన) పడిపోయింది. బంగారం దిగుమతులపై ఆధారపడడంతో రూపాయి బలహీనత దేశీయంగా అధిక ధరలకు కారణమవుతోంది. ఢిల్లీ మార్కెట్లో పసిడి, వెండి సరికొత్త జీవిత కాల గరిష్టాలను నమోదు చేశాయి. సోమవారం 10 గ్రాములకు పసిడి (99.9 శాతం స్వచ్ఛత) రూ. 2,200 లాభపడగా, మంగళవారం మరో రూ. 2,700 పెరిగి రూ. 1,18,900 స్థాయికి చేరింది. డాలర్‌తో రూపాయి బలహీనత నేపథ్యంలో బంగారంలో పెట్టుబడుల డిమాండ్ పెరిగినట్టు ట్రేడర్లు చెబుతున్నారు. ఢిల్లీ మార్కెట్లో వెండి కిలోకి రూ. 3,220 పెరిగి రూ. 1,39,600 స్థాయిని తాకింది. అంతర్జాతీయంగా చూస్తే కామెక్స్ ఫ్యూచర్స్‌లో పసిడి ఔన్స్‌కు 36 డాలర్ల వరకు పెరిగి 3,811 డాలర్లకు చేరుకుంది. వచ్చే ఏడాది కాలంలో బంగారం ధరలు 15%-%20 శాతం మేర పెరగొచ్చని త్రివేష్ అంచనా వేశారు. "ఫెడ్ వడ్డీ రేట్ల కోతను కొనసాగిస్తే, డాలర్ బలహీన పడుతుంది. ఇది బంగారం ధరలు పెరిగేందుకు మద్దతునిస్తుంది"అని పేర్కొన్నారు. తక్కువ వడ్డీ రేట్లు ఎక్కువ కాలం కొనసాగితే, ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులకు డిమాండ్ సంస్థాగతంగా కొనసాగుతుందని, అటువంటి పరిస్థితుల్లో వచ్చే ఐదేళ్లలో 10 గ్రాముల పసిడి ధర రూ. 1.7 లక్షలకు చేరుకోవచ్చని మనీష్ శర్మ అంచనా వేశారు. 2026 మధ్య నాటికి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 4,000 డాలర్లను అధిగమించొచ్చన్నారు. 2%-%5 ఏళ్లలో 5,000 డాలర్లకు వెళ్లొచ్చని (రూ. 1,50,000%-%1,70,000) చెప్పారు. జెఫరీస్ ఈక్విటీ స్ట్రాటజీ గ్లోబల్ హెడ్ క్రిస్టోఫర్ ఉడ్ సైతం బంగారం ధరలు ఇక్కడి నుంచి మరింత పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో ఔన్స్‌కు 6,600 డాలర్లకు చేరుకోవచ్చని (ఇక్కడి నుంచి 70 %కి పైన, అంటే మన దగ్గర రూ. 2 లక్షలు) అంచనా వేశారు. కరోనా విపత్తు నుంచి పుత్తడి ధరల పెరుగుదల మొదలైంది. ఆ తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలుపెట్టడం, మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్%-%పాలస్తీనా%-%ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇవన్నీ భౌగోళికంగా అనిశ్చితులను రాజేశాయి. గతేడాది రెండో పర్యాయం అమెరికా అధ్యక్ష పీఠమెక్కిన డోనాల్డ్ ట్రంప్ సుంకాల పోరుకు తెరతీయడం విలువైన లోహాలకు డిమాండ్‌ను మరింత పెంచింది. సంప్రదాయ డెట్, ఈక్విటీల స్థానంలో ఇన్వెస్టర్లు సురక్షిత సాధనమైన బంగారంలోకి పెట్టుబడులను పెంచుతూ రావడం ధరలకు మద్దతుగా నిలుస్తోంది. అమెరికా రుణ భారం భారీగా పెరిగిపోయిన తరుణంలో డాలర్‌కు బదులు సెంట్రల్ బ్యాంకుల బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇస్తుండడంతో పసిడి ధరలు దిగొస్తాయన్న అంచనాలు తలకిందులవుతున్నాయి. గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు ధరలకు ప్రేరణనిస్తున్నట్టు ఆనంద్‌రాఠి షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్




కమోడిటీ విభాగం ఏవీపీ మనీష్ శర్మ చెప్పారు.

'2005లో 24క్యారట్ బంగారం ధర (10 గ్రాములు) రూ. 7,000 వద్ద ఉంది. 2010 నాటికి రూ. 18,500కు పెరిగింది. 2015లో రూ. 26,300 వద్ద ఉంది. 2025 సెప్టెంబర్‌లో రూ. 1,18,000కు చేరుకుంది. ఈ ఏడాది ఆగస్ట్‌లో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు 36 శాతం పెరిగాయి. ఈ ట్రాక్ రికార్డును పరిశీలిస్తే దీర్ఘకాలంలో బంగారం బలంగా నిలబడుతుంది' అని చెప్పారు. యూఎస్‌లో లిస్టెడ్ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు 215 బిలియన్ డాలర్లకు చేరినట్టు శర్మ తెలిపారు.

## ప్రతీ రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టుకు క్యూఆర్ కోడ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా) సాంకేతికతను మరింత బలోపేతం చేయనుంది. గృహ కొనుగోలుదారులకు, పెట్టుబడిదారులకు పారదర్శక, వేగవంతమైన సేవలను అందించేందుకు సాంకేతికతను వినియోగించనుంది. ఇందులో భాగంగా టీజీ రెరా కార్యాలయంలో కియోస్క్‌ను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎలాగైతే బ్యాంకింగ్ రంగంలో కియోస్క్‌లు చిన్నపాటి బ్యాంక్ అవుట్‌లెట్ లాగా పనిచేస్తాయో.. అదే తరహాలో కస్టమర్లు టీజీ రెరా సేవలన్నీ ఈ కియోస్క్ ద్వారా పొందే వీలుంటుంది. గృహ కొనుగోలుదారులు టీజీ రెరా కార్యాలయాన్ని నేరుగా సందర్శించే అవసరం లేకుండా టీజీ రెరా ప్రాథమిక సేవలన్నీ ఈ కియోస్క్ ద్వారా అందుకోవచ్చని ఓ టీజీ రెరా అధికారి తెలిపారు. ఇది అందుబాటులోకి వస్తే దేశంలో రెరా కియోస్క్ ఏర్పాటు చేసిన తొలి, ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. టీజీ రెరా మొబైల్ అప్లికేషన్ (యాప్)ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. సాంకేతిక అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, ఏప్రిల్‌లో యాప్ అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. దీంతో పాటు క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని టీజీ రెరా అధికారులు నిర్ణయించారు. నిర్దిష్ట ప్రాజెక్ట్ సమాచారమంతా ఈ క్యూఆర్ కోడ్‌లో నిక్షిప్తమై ఉంటుంది. ప్రాజెక్ట్‌కు బయట వీక్షకులకు కనిపించేలా క్యూఆర్ కోడ్‌ను డిస్‌ప్లే




చేయాల్సి ఉంటుంది. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు ప్రాజెక్ట్ డెవలపర్, ప్రమోటర్, అపార్ట్‌మెంట్ల సంఖ్య, అనుమతులు.. ఇలా ప్రాజెక్ట్ గురించి సమస్త సమాచారం ఇట్టే తెలిసిపోతుంది.

డెవలపర్లు ప్రాజెక్ట్ ప్రమోషన్, అడ్వర్టయిజింగ్ సందర్భాలలో క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా పబ్లిష్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే మహారాష్ట్రలో 2023 ఆగస్టులో మహా రెరా ఈ క్యూఆర్ కోడ్‌లను ప్రవేశపెట్టింది. 2017 జులైలో మొదలైన టీజీ రెరాలో ఇప్పటివరకు 10,043 ప్రాజెక్ట్‌లు నమోదయ్యాయి. 4463 మంది స్థిరాస్తి మధ్యవర్తులు, ఏజెంట్లు రిజిస్టరయ్యారు. అలాగే ఇప్పటివరకు టీజీ రెరాకు 2,340 ఫిర్యాదులు అందగా.. సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్, జయత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వైవీఆర్ కన్‌స్ట్రక్షన్స్, సత్యనారాయణ మూల, శ్రీఅమేయా కన్‌స్ట్రక్షన్స్, శ్రీనివాస్ కాకర్ల ఏడుగురు ప్రమోటర్లు/ ఏజెంట్లను డిఫాల్టర్లుగాగుర్తించారు. 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించేనివాస, వాణిజ్య ప్రాజెక్ట్‌లతో పాటు 8, అంతకంటే ఎక్కువ అపార్ట్‌మెంట్లు, నిర్మాణాలను టీజీ రెరాలో నమోదు చేసుకోవాల్సిందే.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215